నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 23, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు





## క్షయ రహిత ప్రాంతంగా చేయాలి :

### జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



16లో...

## కాంగ్రెస్‌తో వామపక్షాల

# పొత్తు కుదిరేనా..?







- ఉమ్మడిగా పోటీకి నిర్ణయం
- ప్రజా సమస్యలపై పోరు ముమ్మరం
- లబ్ధి పొందేందుకే మహిళా రిజర్వేషన్ బిల్లు

**ప్రభాతవార్త సూర్యాపేట :** ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయం దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ సమీకరణలు రోజురోజుకు మారుతున్నాయి. వివిధ పార్టీల్లో అసమ్మతులను బుజ్జగిస్తున్నారు. అసమ్మతివాదుల మధ్య సయోధ్యను కుదిర్చే చర్యలను తీసుకుంటున్నారు. వివిధ పార్టీల్లోకి చేరికల ప్రక్రియ కొనసాగుతుంది. ఒక పార్టీ నుండి మరొక పార్టీలోకి చేరికలు వేగవంతమయ్యాయి. అధికార బిఆర్ఎస్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల టికెట్లు ఖరారరు చేయడంతో వారు ప్రచారంలోకి దూసుకుపోతున్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మాత్రం టికెట్ల ఖరారుకు కసరత్తు చేస్తున్నారు. మరో వారం రోజుల్లో టికెట్ల ఖరారు కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. బిఆర్ఎస్, బిజెపి ఎవరితో పొత్తు పెట్టుకోకుండానే ఒంటరి పోరుకు సిద్ధమవుతున్నాయి.

వివరాలు 2 పేజీలో...

### అక్టోబర్ 2న సూర్యాపేటలో

## ఐటి హబ్ ప్రారంభం

ఈ నెల 26న జాబ్‌మేళా

మొదటి విడతగా 250 మంది యువతకు ఐటి ఉద్యోగాలు



16 వ పేజీలో...

- 5ఏళ్లలోపే నీలగిరి అభివృద్ధి
- రూ.1,500 కోట్లతో పనులు
- ఒక్క జిల్లా కేంద్రానికే రూ.900 కోట్లు మంజూరు
- కెసిఆర్ దత్తతతోనే నల్లగొండ సస్యశ్యామలం
- త్వరలో జిల్లాకు ఐటి కొలువులు
- సబ్బండ వర్గాల ప్రజల పట్ల ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక దృష్టి

## ఈ నెలాఖరుకి సాగర్ నీరు విడుదల

### ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**నేరేడుచర్లటౌన్, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుండి ఎడమ కాలువకు ఈ నెలాఖరుకు ఒక తడి నీరు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారులను ఆదేశించినట్లు హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పేర్కొన్నారు.

16లో...

## నాడు వెనుకబాటు..!

# నేడు సుందరవదనం..!!




**నల్లగొండటౌన్ ప్రభాతవార్త :** ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాల తరబడి తీవ్ర వెనుకబాటుకు గురైన నియోజకవర్గం నల్లగొండ. గత 20 సంవత్సరాల నుండి పట్టించుకునే పాలకుల్లేక, అభివృద్ధితకి సరిపడా నిధులు లేకపోవడంతో నీలగిరి అభివృద్ధి చెందటంలో కుంటు పడింది. పట్టణంలో ఇరుకు రోడ్లు, అధ్వాన్నమైన డ్రైనేజీ వ్యవస్థ, కరువైన మౌలిక వసతులతో అనేక సమస్యలు ప్రజలను వేధించేవి. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నాలుగు సంవత్సరాలలోనే నల్లగొండ రూపురేఖలు మారాయి.

2లో...

# కాంగ్రెస్‌తో వామపక్షాల పొత్తు కుదిరేనా?

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్‌తో వామపక్షాలపొత్తు విషయమై నేటికీ స్పష్టత రాలేదు. వీరి మధ్య పొత్తు కుదిరేనా అనేది ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తే సందేహంగానే ఉంది. వామపక్షాలు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునేందుకు సుముఖంగా ఉన్నప్పటికీ వారు సూచించిన సీట్లు కాంగ్రెస్ కేటాయిస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ కూడా పొత్తుకు అంతగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో వామపక్షాలు ఉమ్మడిగా ఎన్నికల రంగంలోకి దూకేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 21న హైద్రాబాద్‌లో జరిగిన సిపిఐ, సిపిఎం రాష్ట్ర నాయకుల ఉమ్మడి సమావేశంలో పలు అంశాలు చర్చించారు. ఇరుపార్టీల ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొని జరగబోయే ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహాలను చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు అవినీతిపై పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించారు. పొత్తులు కుదిరనా కుదరకపోయినా తమ పంథా మాత్రం మార్చుకునే ప్రసక్తే లేదనే నిర్ణయానికి ఇరు పార్టీల నకేతలు వచ్చినట్లు తెలుస్తుంది. మొదట్లో బిజెపిని వ్యతిరేకించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రస్తుతం బిజెపికి సహకరిస్తున్నట్లు వామపక్షాల నాయకులు నిర్ధారణకు వచ్చారు. ఈ నేపథ్యంలో ప్రజాసమస్యలపై మరింత పోరు ఉధృతం చేయాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్‌తో పొత్తు విషయం వామపక్ష నాయకులు నిర్వహించిన సమావేశంలో చర్చకు రానట్లు పలువురు ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. దీంతో కాంగ్రెస్, వామపక్షాల పొత్తు కుదురుతుందా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖరారు పనిలో నిమగ్నమైనందున ఈ లోపే పొత్తు ఖరారు కావాల్సి ఉంది. నేటికీ ఎలాంటి స్పష్టత లేకపోవడంతో కాంగ్రెస్ వామపక్షాల మధ్య పొత్తు ఉండదనే ప్రచారం జోరుగా సాగుతోంది. అందుకే వామపక్షాలు ఉమ్మడిగా పోటీ చేసే ఆలోచనకు వచ్చాయి. కేంద్రంలో మొదటి నుంచి సిపిఎం, సిపిఐలు బిజెపిని వ్యతిరేకిస్తున్నాయి. దేశంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల వామపక్షాల అగ్రనాయకత్వం గుర్రుగా ఉంది. ఎన్నికల్లో బిజెపి ఓటమే లక్ష్యంగా పని చేయాలనే వామపక్షాలు కంకణం కట్టుకున్నాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందేందుకే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని వామపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. జరగబోయే ఎన్నికలకు ఈ బిల్లు వర్తించదని మరో మూడు, నాలుగు సంవత్సరాల సమయం తీసుకుంటుందన్నారు. ప్రజాసమస్యలే పరిష్కార దిశగా ఉద్యమాన్ని సిపిఎం, సిపిఐలు ఇకముందు మరింత ఉధృతం చేయనున్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో తమ ప్రభావాన్ని చూపేందుకు సమాయత్తమవుతున్నారు. ముఖ్యంగా నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో సిపిఎం ప్రభావం ఉంది. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని, మిగిలిన నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్ ఆశించిన స్థాయిలో పనిచేస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జగరబోయే ఎన్నికల్లో వామపక్షాలు ఉమ్మడిగా పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# గుర్రంపోడ్‌లో దొంగలు హల్‌చల్



**గుర్రంపోడ్, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** గుర్రంపోడ్ మండల కేంద్రంతో పాటు శివారులో వద్దిరెడ్డిగూడెం, శాంతినగర్ గ్రామాలలో అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. శాంతినగర్‌లో వద్దిరెడ్డివెంకట్‌రెడ్డి ఇంట్లో పార్క్ చేసి ఉన్న హోండా షైన్ బైక్‌ను దొంగలించారు. వద్దిరెడ్డిగూడెం గ్రామానికిచెందిన వద్దిరెడ్డి అంజిరెడ్డి ఇంట్లో బీరువా తెరచి రూ.4వేలు దోచుకొని మరియు ఆయన భార్య శాంతమ్మ మెడలో బంగారు చైన్ లాగే ప్రయత్నం చేయగా ఆమె కేకలు వేయగానే దొంగలు అక్కడి నుండి పారిపోయారు. మండల కేంద్రంలోని మేకల విజయ్‌రెడ్డికి చెందిన ఎలక్ట్రిక్ షాప్‌లో షట్టర్ తాళాలు పగలగొట్టి రూ. 40వేలు నగదును దోచుకున్నారు.కున్‌రెడ్డి యాదయ్య ఇంట్లో బీరువాతాళాలు పగలగొట్టి 20తులాల వెండి అర్ధతులం బంగారం దొంగలించారు. ఇలా మండల కేంద్రంలో దొంగతనాలు జరిగిన స్థలాలను ఎస్సై శివప్రసాద్ క్లూస్ టీంతో పరిశీలించారు.

# నాడు వెనుకబాటు..! నేడు సుందరవదనం..!!

మొదటి పేజీ తరువాయి




దశాబ్దాల నాటి దారిద్ర్యం వీడి నల్లగొండ కొత్త వెలుగులు ప్రసరిస్తున్నాయి. దాదాపు రూ.1,500కోట్ల అభివృద్ధి సాధ్యమైంది. నల్లగొండను దత్తత తీసు కున్న సిఎం కెసిఆర్ రూ.900 కోట్లు కేటాయించడంతో శరవేగంగా పట్టణాభివృద్ధి జరుగుతుంది. ఇప్పటికే మంజూరైన రూ.716.77 కోట్లతో జిల్లా కేంద్రం రహదారులు విశాలంగా మారాయి. ప్రధాన వీధులలో జంక్షన్లు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. సమీకృత మార్కెట్, మినీ పార్కులతో పట్టణ కళకళలాడుతుంది. జిల్లా కేంద్రంతోపాటు మరోవైపు నియోజకవర్గంలోని నల్లగొండ, కనగల్, తిప్పర్తి, మాడుగులపల్లి మండలాల్లోను అభివృద్ధి కొనసాగుతుంది.

**రూ.1,500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి..**

20 సంవత్సరాలు ఒకే వ్యక్తి అధీనంలో ఉన్న నల్లగొండ నియోజకవర్గం వెనుకబాటుకు గురికాగా కెసిఆర్ దత్తత తీసుకున్న నల్లగొండను నాలుగేళ్లలోనే ప్రగతిపథంలో పయనిస్తుంది. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపడంతో జిల్లా కేంద్రం మరింత అభివృద్ధి బాట పట్టింది. రూ.1500 కోట్లతో నియోజకవర ్గం అన్ని రంగాల్లో దూసుకుపోతుంది. ప్రధానంగా నీలగిరి పట ్టణం రూ.900 కోట్లతో అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంటుంది. రూ.50 కోట్లతో ఐటి హబ్ నిర్మాణం చేపడుతున్నారు. రూ.36 కోట్లతో ఎన్‌జి కళాశాల ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని 73 గ్రామ పంచాయితీలలో దాదాపు వంద కోట్లతో పలు అభివృద్ధి పనులకు పునాది వేశారు.

**జిల్లా కేం ద్ర ఆస్పత్రికి మరిన్ని నిధులు ...**

పేదలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్ధేశ్యంతో రాష్ట్ర సర్కార్ నల్లగొండ జనరల్ ఆస్పత్రిని 250 పడకల నుంచి 550 పడకలకు విస్తరించింది. దీంతోపాటు దవాఖానాలో అధునాతన పరికరాలు సమకూర్చడ ం, వైదు ్యల కేటాయింపుతో పేదలకు చేరువైంది. డయాలసిస్ కేంద్రం, పది పడకలతో పాలీ కేర్ క్యాన్సర్ యూనిట్, పిల్లల కోసం 12 పడకలతో ఐసియు, రెండు ఆక్సి జన్ ప్లాంట్ల ఏరా ్పట్లు చేసి 550 పడకలకు ఆక్సి జన్ అందేలా ఏర్పాటు చేశారు. రక్త పరీక్ష నుంచి సిటిస్కాన్ వరకు ఇక ్కడే ఉచితంగా చేస్తున్నారు.

**మెడికల్ కళాశాల భవనం కోసం రూ.251 కోట్లు...**

నల్లగొండ ఎమె ్మల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల మంజూరు చేయించారు. ఈ మెడికల్ కళాశాలలో ప్రస్తుతం బ్యాచ్‌కు 150 మంది చొప్పున నాలుగు బ్యాచ్‌ల్లో 600 మంది విద్యార్థులు పలు కోర్సులో వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. రూ.251 కోట్లతో మెడికల్ కళాశాల భవనం ప్రస్తుత పట్టణంలోని ఎస్‌ఎల్‌బిసి సమీపంలో శరవేగంగా పనులు కొనసాగుతున్నాయి.

**గ్రామాలు మరింత అభివృద్ధి...**

నల ్లగొండ నియోజకవర్గంలో మొత్తం 73 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఈ పంచాయితీలలో పల్లె ప్రగతి, ఎస్‌డిఎఫ్, ఇతర ప్రత్యేక నిధులతో గ్రామాలు పరిశుభ్రంగా మారాయి. మౌలిక వసతులు సమకూరాయి. రూ.7.3 కోట్లు వెచ్చించి అన్ని గ్రామ పంచాయితీలు ట్రాక్టర్లు కొనుగోలు చేయడంతో రెగ్యులర్‌గా చెత్త సేకరణ జరుగుతుంది. ఆ చెత్తను ఎరువుగా మార్చడానికి రూ.2.80 కోట్లతో గ్రామాలలో డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణాలు చేపట్టారు. రూ.7 కోట్లతో వైకుంఠదామాలు, రూ.2 కోట్లతో ప్రకృతివనాలు, బృహత్ పల్లె ప్రకృతివనాలు ఏర్పాటు చేశారు. రైతులు ఒకే దగ్గర చేరి చర్చించుకు నేందుకు, అధికారుల సలహాలు తీసుకోవడానికి రూ.3.52 కోట్లతో నియోజకవర్గంలో 16 రైతు వేదికల నిర్మాణాలు చేపట్టారు. హరితహారం కింద ప్రతి గ్రామంలో వన నర్సరీ ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతున్నారు. ఎస్‌డిఎఫ్ నిధులు రూ.33 కోట్లతో రెండేళ్ల కిందట సిసి రోడ్డు వేయగా, మలిదశలో ప్రస్తుతం రూ.19.8 కోట్లతోపాటు ఉపాధి హామీకింద మరో రూ.30 కోట్లతో సిసి రోడ్లు వేశారు. మిషన్ భగీరథ ద్వారా నియోజకవర్గంలో 79,309 ఇండ్లకు నీటి కనెక్షన్లు ఇచ్చి మంచినీటిని అందిస్తున్నారు. తిప్పర్తి మండలం మామిడాలలో రూ.4 కోట్లతో వాగుపై బ్రిడ్జినిర్మాణం జరుగుతుంది. అదేవిధంగా 7,335 కిలోమీటర్ల మేర పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి రోడ్ల నిర్మాణం జరిగింది.

**సుందరంగా నల్లగొండ నియోజకవర్గం ..**

స్వరాష్ట్రంలో నల్లగొండ నియోజకవర్గం అభివృద్ధిపథంలో సుందరంగా పయనిస్తుంది. ఎన్నికలలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీకి అనుగుణంగా పట్టణ అభివృద్ధికి రూ.900 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, ఆ వెంటనే రూ.716.77 కోట్లు విడుదల చేసింది. దాంతో పట్టణం అందంగా రూపుదిద్దుకుంటుంది. పట్టణంలోని అన్ని రోడ్ల ఆధునీకరణతోపాటు మర్రిగూడ బైపాస్, కళాభారతి, ఆర్ అండ్‌బి అతిధిగృహం నిర్మాణం, ప్రధాన కూడళ్లలో జంక్షన్లు, సెంట్రల్ లైటింగ్, స్వాగత తోరణాల ఏర్పాటు, వల్లభరావు, ఉదయసముద్రం చెరువుల ఆధునీకరణ, సమీకృత మార్కెట్లు, రైతు బజార్ల ఏర్పాటు, పార్కులు, స్టేడియం అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. వీటిల్లో ఇప్పటికే చాలా వరకు పూర్తికగా మరి కొన్ని పనులు జరుగుతున్నాయి. కొన్నిటెండర్ల దశలో ఉన్నాయి. రూ.50కోట్ల ఐటి హబ్ నిర్మాణం చేపట్టగా పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇది మరో ఏడాదిలో పూర్తి కానుండగా ..దాదాపు 1500 మంది సాఫ్ట్‌వేర్ నిపుణులకు ఉద్యోగ అవకాశం లభించనుంది.

**అభివృద్ధి చేసి రాష్ట్రానికి, నియోజకవర్గానికి రోల్ మోడల్‌గా చేస్తా..- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**



నల్లగొండ నియోజకవర్గం 20 ఏళ్లలో జరగని అభివృద్ధి ఈ నాలుగేళ్లలోనే చేసి చూపించాను. నల్లగొండను మరో సిరిసిల్ల, సిద్ద ిపేటలా అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్ మోడల్‌గా అందించడమే నాలక్ష్యం. నల్లగొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం రూ.900 కోట్లు కేటాయించగా, ఇప్పటి వరకు రూ.716.77 కోట్లు మంజూరయ్యాయి. నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మండలాల్లో ఎస్‌డిఎఫ్ నిధులతో తొలిదశలో రూ.33 కోట్లు, మలిదశలో రూ.19.30కోట్లతో సిసిరోడ్ల నిర్మాణం, ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు మరో రూ.30 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మూడు మండలాల్లోని 73 గ్రామపంచాయితీల లో రూ.19.80కోట్లతో ట్రాక్టర్ల కొనుగోలు, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠదామాలు, రైతు వేదికల నిర్మాణం, ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికి రూ.251 కోట్లు కేటాయించగా పనులు జరుగుతున్నాయి. నల్లగొండలో రూ.50 కోట్లతో ఐటి టవర్ నిర్మాణ పనులుపూర్తి కావస్తుంది. రూ.36 కోట్లతో నాగార్జున కళాశాలను ఆధునాతన వసతులతో నిర్మాణం జరుగుతుంది. ఉదయ సముద్రం ట్యాంక్‌బండ్‌కు రూ.75 కోట్లు మంజూరు, నల్లగొండ పట్టణంలో క్లాక్‌టవర్ సెంటర్ నుంచి మర్రిగూడ బైపాస్ వరకు రోడ్డు, జంక్షన్లు, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తయా ్యయి. మున్సిపల్, రాజీవ్ పార్కుల ఆధునీకరణ, కొత్తగా చేపట్టిన అర్బన్‌పార్ ్క, మినీ పార్కుల నిర్మాణాలు పూర్తయ్యాయి. కేశరాజుపల్లి నుంచి దుప్పలపల్లి వరకు రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. తిప్పర్తి మండలంలోని మామిడాల గ్రామంలో వాగుపై రూ.4 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి.


**నల్లగొండను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం...**

నియోజకవర్గ ప్రజలు గతంలో ఒకే వ్యక్తికి రెండు దశాబ్దాల పాటు అవకాశం ఇచ్చినా ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడింది. నేను ఎమ్మెల్యే అయ్యాక ఇప్పటి వరకు నల్లగొండ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సుమారు రూ.1500 కోట్లు తీసుకు వచ్చాను. నల్లగొండ పట్టణ అభివృ ద్ధికి సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ సహకారంతో రూ.900 కోట్లు మంజూరు చేయించా. ఇందులో ఇప్పటికే రూ.716 కోట్లు విడుదల కాగా, పలు అభివృద్ధి పనులు చేపట్టాం. సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పట్టణమంతా రాత్రిపూట జిగేల్‌మనేలా ప్లాన్ చేశాం. అదేవిధంగా నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాల్లో 73 గ్రామపంచాయితీలు, వాటిపరిధిలోని ఆవాసాల అభివృద్ధికి పల్లె ప్రగతి, ఎస్‌డిఎఫ్, ఉపాధి హామీ నుంచి రూ.100 కోట్లకు పైగా వెచ్చించి సీసీ రోడ్లు, వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతివనాల నిర్మాణం చేశాం. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్ సహకారంతో నల్లగొండకు ఐటి హబ్, మెడికల్ కాలేజీ తీసుకువచ్చాం.

**పల్లెలు గ్రామ స్వరాజ్యానికి పునాదులు..**
**పెరిక శ్రీనివాస్, నల్లగొండ**

నల్లగొండ నియోజకవర్గంలోని పల్లెలు గ్రామ స్వరాజ్యానికి నేడు పునాదులుగా ఉన్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. నేడు కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లె ప్రగతితో గ్రామాలు పరిశుభ్రంగా మారాయి. మా గ్రామంలో చెత్త సేకరణ ఉండేదికాదు, డ్రైనేజీలు క్లీన్ చేయక పోయేది, వీధిలైట్లు పోయినా అధికారులు, పాలకులు పట్టించుకోలేదు. గ్రామాలలో ఎవరైనా చనిపోతే కర్మకాండలు చేసే స్థలం లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకు వచ్చిన పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. ఇపుడు రోజుతప్పిరోజు వీధులను ఊడ్చటం, మురుగు కాలువల శుభ్రం చేస్తున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు పార్కులను తలపిస్తున్నాయి. రోడ్లుకు ఇరువైపులా మొక్కలు పెద్దవి కావడంతో పచ్చని వాతావరణం నెలకొంది.

**గ్రామీణ రోడ్లకు మహర్దశ..**
**సందుపట్ల పరమేష్ (కంచనపల్లి)**



నియోజకవర్గంలో అన్ని గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చింది. గతంలో గ్రామాలలో కొద్దిపాటి చినుకులు పడినా వీధులన్నీ జలమయం అయ్యేవి.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ



అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాటోత్ సోమన్న కుటుంబానికి ఆర్థికసాయం

*తిరుమలగిరి 22 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలం తాటిపాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జాటోత్ సోమన్న(45) శుక్రవారం మృతి చెందారు. సోమన్న మృతి పట్ల తాటిపాముల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, నాయిని నర్సయ్య, పులిమామిడి యాదగిరి, సుదర్శన్, అంజయ్య, ఎర్ర యాదగిరి, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదిదేవుడికి లక్ష పుష్పార్చన, అన్నదానం





### -గణపతిదేవుని నామస్మరణతో మార్మోగిన రాజాపేట

*రాజాపేట ప్రభాతవార్త:*

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించినట్లే రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంఓల లక్ష పుష్పార్చన, అన్నదాన కార్యక్రమం జరిగింది. శుక్రవారం దాత నంగునూరు సత్యనారాయణ జగదాంబ దంపతులు వారి కటుంబ సభ్యులు లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని చేపట్టగా మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ఆధ్వర్యంలో మొదటగా నంగునూరు రాజు రితిక దంపతులు ఆదిదేవునికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దాత నంగునూరు సత్యనారాయణ జగదాంబ రాజు రితిక, సోమయ్య ప్రణవి కుటుంబ సభ్యులతో పాలు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష పుష్పార్చన గావించారు. అష్టోత్తం నామ్మ స్మరణతో గణపతి దేవుడికి వివిధ రకాల పుష్పాలతో అభిషేకం చేస్తూ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష పుష్పార్చన విశేషాలను కలిగే ప్రయోజనాలను ఆలయ అర్చక స్వామి వివరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. తీర్థప్రసాద వితరణ మహదాశీర్వచనం జరిగింది. అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా వినాయక చవితి ఉత్సవాలను చేస్తూ విశేష పూజ కార్యక్రమాలతో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాలు జరపడం అభినందనీయమని, ఆదర్శనీయంగా ఉందని పలువురు కొనియాడారు.

## మొరిగాడి నర్సయ్య వర్ధంతి వేడుకలు


*ఆలేరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*



మొరిగాడి నర్సయ్య మూడవ వర్ధంతి వేడుకలు తిరస్కరించుకొని శుక్రవారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో శ్రీ కనకదుర్గ ఆలయంలో మొరిగాడి నర్సయ్య సార్ కుటుంబ సభ్యులు మొరిగాడి లక్ష్మీ, విద్య సాగర్, గీత, దేవి, వెంకటేష్, మాదవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొలుపుల హరినాథ్ కోశాదికారి బేతి రాములు, చంద్రశేఖర్, శ్రీను, నర్సింహులు, భక్తులు పాల్గొన్నారు.

## గాయం బాల్ రెడ్డి సేవలు ఆదర్శం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయం బాల్ రెడ్డి బదిలీపై గూడూరు జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో రఘునాథపురం పాఠశాల గుర్తింపు తెచ్చేలా పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉండేలా బాల్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజాపేట మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పల్లి సంతోష్ గౌడ్ శాలువాలతో వారిని సన్మానించారు.

## మిషన్ భగీరధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*భువనగిరి ప్రభాతవార్త:*



మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల సమ్మె చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు సమస్యల పరిష్కారానికై నిరాహార దీక్షలు చేపట్టారు.

## 10 కోట్ల దేవాలయాల నిధులు కామారెడ్డికి మల్లింపు

### -కేసీఆర్ రాజకీయ లబ్ధి కోసమే

### -బీజేపీ జిల్లా అధ్యక్షులు పిచి శ్యాంసుందర్ రావు ఆరోపణ

*భువనగిరి ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయాల నుండి 10 కోట్లు కామారెడ్డి నియోజకవర్గానికి నిధులు మళ్లించి దేవాలయ నిధులతో రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే ఇటీవల సీఎం కేసీఆర్ కామారెడ్డిలో ఎన్నికల పోటీకి పేరు ప్రకటించడంలో అభివృద్ధి పేరిట ఇతర దేవాలయాల నిధులను మళ్లించి రాజకీయాలు చేయడం శోచనీయమన్నారు. హిందూ మతంపై దేవాలయాలపై ప్రేమతో చేసింది కాదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యంగా కొలన పాకలు అభివృద్ధికి నోచుకోని ఎన్నో దేవాలయాలు మఠాలు నేటికీ ఇక్కడ దేవాలయ అభివృద్ధిని పట్టించుకోకపోవడం నిధులను మళ్ళించడం పట్ల సరియైనది కాదని ఆయన అన్నారు. దేవాలయంలో భక్తులు ద్వారా సమకూరిన నగదు, బంగారు, వెండి ఇతరతర వస్తువులు ఆయా దేవాలయాలకు ఖర్చు చేయవలసిన నిబంధన ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మళ్లించి భక్తుల మనోభావాలను విరుద్ధంగా నిధులను మళ్లించి రాజకీయాల్లో చేయడం మానుకోవాలని హితవు పలికారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని దేవాలయ పునరుద్ధరణకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, వేముల అశోక్, పాశం భాస్కర్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, సుదగాని హరిశంకర్ గౌడ్, నర్ల నర్సింగ్ రావు, పడాల శ్రీనివాస్, వట్టి పల్లె శ్రీనివాస్ గౌడ్, చందర్ మహేందర్ గుప్తా, నల్ల మానశేఖర్, పాదరాజు ఉమా శంకర్‌రావు, కోటి, ఉపేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్

*భువనగిరి, ప్రభాతవార్త :*



భువనగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దే నేపథ్యంలో జరుగుతున్న నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో యార్డ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని రైతులకు, కమీషన్ దారులకు, మార్కెట్ సిబ్బందికి వసతులు కల్పిస్తూ నిర్మాణం జరుగుతుందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణం జరుగుతుందన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా.జడల అమరేందర్‌గౌడ్, రైతు సంఘం జిల్లా కొలుపుల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువతి ఆత్మహత్య

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేటకు చెందిన ఎర్ర కళ్యాణి అలియాస్ దప్పు కళ్యాణి మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం ఎస్ఐ సుధాకర్ రెడ్డి వివరాలు తెలుపుతూ ఈనెల 19న పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# విద్యార్థి యువత ముందు చూపుతోటే మాధకద్రవ్యాల నియంత్రణ

మునగాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:
విద్యార్థి యువత ముందు చూపుతోనే మాదకద్రవ్యాల నియంత్రణ సాధ్యమని ఎస్ఐ లోకేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు మాదకద్రవ్యాల నివారణ కోసం డివైఎఫ్ఐ రూపొందించిన స్టిక్కర్లను వారు స్థానిక డివైఎఫ్ఐ నాయకులు, పోలీస్ సిబ్బందితో కలిసి విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో చిన్న వయసులోనే విద్యార్థి యువత మాదకద్రవ్యాలు మత్తు పానీయాలు, నిషేధిత గంజాయి లాంటి మత్తుమందులు తీసుకుంటూ తమ చక్కటి ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవడంతో పాటు కుటుంబ వ్యవస్థను కూడా ఆగం కావడడానికి కారణం అవుతున్నారని అన్నారు. మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ద్విచక్ర వాహనాలకు స్టిక్కర్లు అంటిస్తూ ఇలాంటి సేవ కార్యక్రమం నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ కృష్ణమూర్తి, సిబ్బంది జానీ, రాంబాబు, లక్ష్మణ్, ఈశ్వర్, ఏఆర్ కానిస్టేబుల్ మామిడి ట్రిల్లర్ మంజు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గద్దం వినోద్, దేవారం శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు ప్రారంభం

నడిగూడెం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త
టిపిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానికంగా సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్ బిక్షం మాట్లాడుతూజోన్ 2 పరిధిలోని జిల్లాల్లో ఆగిపోయిన బదిలీలు, పదోన్నతులకు సంబంధించి స్టే వెకెంట్ చేయించి కొనసాగించాలని ఆయన కోరారు. జులై నుంచి అమలు కావాల్సిన పిఆర్సి కమిటీ ఎన్నిక చేసి ఐఆర్ను ప్రకటించాలని ఉద్యోగులకు రావాల్సిన 3 డిఎలు ఇవ్వాలన్నారు. పాఠశాలల పరిశుభ్రతకై స్కావెంజర్లను నియమించాలన్నారు. సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్



నాయకులు రామనర్సయ్య, ఎఐడి మౌలానా, రామినేని సతీష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వర్షం రాకతో ఊరట చెందిన రైతులు

నడిగూడెం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త
మండలంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రైతులు ఊరట చెందారు. కొద్ది రోజులుగా వర్షాలు కురవకపోవడంతో వరి పైర్లు ఎండి పోతున్నాయని ఆందోళన చెందుతున్న రైతాంగానికి వర్షం కురవడంతో ఉప శమనం పొందారు. భూగర్భనీటిమట్టం అడుగంటడంతోసాగునీటి సౌకర్యం లేక ఆందోళన చెందుతున్న రైతులకు వర్షం రాక ప్రయోజనాన్ని కలి గించింది. ఉక్కపోతతో అల్లాడుతున్న జనం ఉపశమనం పొందారు. కొంత మేరకు వరిపొలాల్లో నీరు చేరడంతో చిరుపొట్ట దశలో ఉన్న వరిపైర్లు ఎదిగే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. సాగర్ ఎడమ కాల్వ నీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మండల స్థాయి స్కూల్ గేమ్స్

వలిగొండ, ప్రభాతవార్త :



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ను శుక్రవారం స్థానిక ప్రభుత్వ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నూతి రమేష్‌రాజ్ పాల్గొని ప్రారంభించారు. విజేతలకు బహు మతులను ఎంపీపీ సౌజన్యంతో సమకూర్చారు. అండర్ 17 సంవత్స రాలలోపు బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించగా బాలికల విభాగంలో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ వేముల కొండ, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ టేకులసోమవారం, కబడ్డీ ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ టేకులసోమారం, ద్వితీయ బహుమతి లోతుకుంట మోడల్ స్కూల్, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ సంగం బాలుర విభాగంలో, కోకో ప్రథమ బహుమతి సంగం గెలుపొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కరచారి, స్థానిక సర్పంచ్ బొళ్ల లలిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ మైసొళ్ల మచ్చగిరి, ఎంపిటీసీ పలుసం రమేష్, పీఈటీలు గంజి బండిదాస్, స్వామిరాజ్, ఎక్కలదేవి, మల్లేశం, కాసుల జయరాణి, కే.మమత, ఐలయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

..... దోటి వెంకన్న

చండూరు,22సెప్టెంబర్,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వంఅంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న డిమాండ్ చేశారు. ఏఐటియుసి, సిఐటియు సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం చండూరు మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు అంగన్వాడీలు చేస్తున్న 12వ రోజు సమ్మెలో మోకాళ్లపై కూర్చుని నిరసనవ్యక్తం చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీలకు గ్రాట్యుటీ, ప్రమాదభీమా,రిటైర్మెంట్ బెనిఫిట్స్, పదోన్నతులు, కనీస వేతనం 26 వేలు,ఇతర అలవెన్సులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు నాయకులు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కేదారి, సునీత, జగదీశ్వరి, విజయనిర్మల , తార, శోభ, నాగమణి, రమణమ్మ, జ్యోతి, రాజేశ్వరి, అనూష, జంగమ్మ, సోని ,రాణి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఈద్గాహ్ కమిటీ ఎన్నిక

దేవరకొండ,22సెప్టెంబర్,ప్రభాతవార్త:
దేవరకొండ పట్టణంలోని స్థానిక మక్కా మస్జిద్‌లో దేవరకొండ ఈద్గాఅండ్ కాంప్లెక్స్ మక్కా మస్జిద్ నూతన కమిటిని శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షుడుగా సయ్యద్ అజీమొద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇలియస్ పటేల్, గౌరవాధ్యక్షులుగా ఎండి షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా సాలర్ ఖదీర్,జాఫర్, షబ్బీర్, కార్యదర్శులుగా జామిన్ అలీ, షేక్ బురాన్, షేక్ ఇల్యాస్ బాబా, ,సహాయ కార్యదర్శులుగా ఎండా ఖాజా, ఖైసర్; అఫ్రోజ్‌లతో పాటు 20మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల నిర్వహణ కమిటి సభ్యులుగా మహ్మద్ అబ్దుల్ బాసిత్, మహ్మద్ మొప్తి జావిద్ హుస్సేన్,మహ్మద్ మొప్తి రిజ్వాన్ మహ్మద్ ఖాజా ఖైరత్‌లు ఉన్నారు.



# కోదాడ వార్త



# విజయ్‌కుమార్ మృతికి సంతాపం

కోదాడటౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:
తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కోదాడ నియోజకవర్గ మాజీ టీఆర్ఎస్ ఇంచార్జి, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు విజయకుమార్ శుక్రవారం ఉదయం మృతి చెందారు. విజయకుమార్ మృతదేహాన్ని సంద ర్శించి తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ న్యూ డెమోక్రసీ నాయకులు పోటు సూర్యం నివాళుర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ విజయకుమార్ మృతి చాలా బాధకరమని మంచి వ్యక్తిని కోల్పోయామని సంతాపాన్ని ప్రకటించారు.

# మెప్మా ఆర్‌సీలకు కనీస వేతనం చెల్లించాలి

కోదాడటౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:
పెరిగిన వేతనాలకు అనుగుణంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న మెప్మా ఆర్పీలకుక కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సీఐటీయు కోశాదికారి కోటగిరి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ మున్సిపలిటీ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో నిత్యం జీవన ప్రమాణ వ్యయం పెరుగుతుందని దానికి అనుగుణంగా ఆర్పిలకు వేతనాలు చెల్లించాలని కోరారు.

# కొనసాగుతున్న వినాయక పూజలు

నడిగూడెం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు కొనసాగుతున్నాయి. నడిగూడెం, చెన్నకేశవాపురం గ్రామాల్లో శుక్రవారం బివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుర్ర పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తవ్వాలంటే విఘ్నేశ్వరున్ని పూజించా లన్నారు. ప్రతి ఒక్కరికి విఘ్నేశ్వరుడి అనుగ్రహం ఉండా లన్నారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. వినాయక చవితి వేడుకలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్‌రెడ్డి, సుధారాణి, నాగరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మండలవాసికి డాక్టరేట్

చండూరు,22సెప్టెంబర్,ప్రభాతవార్త:



చండూరు మండల వాసి నకిరేకంటి మధుకు డాక్టరేట్ లభించింది. మండలంలోని మున్సిపాలిటీ అంగడిపేట గ్రామానికి చెందిన నకిరేకంటి మధు గేట్ ద్వారా ఓయులో పిహెచ్‌డి అడ్మిషన్ పొందారు. సైంటిస్టు డి ఎల్ ఆర్ ఎల్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది.గత 12 సంవత్సరాలుగా ఆయన వివిద ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తునే, మరోవక్క రిసెర్చ్ స్కాలర్‌గా వివిద ఇంటర్నేషనల్ జర్నల్స్, కాన్ఫరెన్స్‌లో 25కుపైగా పరిశోధన పేపర్స్ పబ్లిష్ చేశారు.గ్రామీణ , నిరుపేద కుటుంబ నేపథ్యంలో పుట్టిన మధు డాక్టరేట్ అందుకుని అందరికి ఆదర్శంగా నిలిచారు.

# వినాయక మండపాల్లో ఎమ్మెల్యే చిరుమర్తి పూజలు





చిట్యాలరూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని వెంబావి గ్రామపరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లోని విఘ్నేశ్వరులను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి,నాయకులు జనగాం నర్సింహాగౌడ్, ఉత్సవకమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**గాదిరెడ్డిపల్లిలో**..చిట్యాల మండలం నేరడ గ్రామపరిధిలోని గాదిరెడ్డిపల్లిలో ప్రతిష్టించిన వినాయకుడిని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమాలలో సర్పంచి దుబ్బాక శోభావెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తీగల వెంకటరావు, పాల శేఖర్ రావు, రామగిరి నాగేశ్వరరావు, హనుమంతరావు, రామారావు, నరేందర్ రావు, నర్సింగరావు, గంగాధర్‌రావు, యాదగిరిరావు, చింటురావు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి జాగ్రత్తలు తీసుకోవాలి

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

గర్భిణులు, తల్లులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, తీసుకోవడం వలన బిడ్డ ఎదుగుదలే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని,సంపూర్ణ ఆరోగ్యం కోసం జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ ఏసీడీపీవో వెంకటమ్మ అన్నారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా శుక్రవారం మండలం వెలిమినేడులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. పౌష్టికాహారం, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యతను, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహా, ఏఎన్ఎం మాధవిలత, భాగ్యలక్ష్మి, పీహెచ్సీ సూపర్వైజర్ శ్యామల, అంగన్వాడీ టీచర్లు సుజాత, గీత, విజయలక్ష్మి, హేమలత, ఆశా కార్యకర్తలు అండాలు, మమత, చంద్రకళ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**...నూనె వెంకటేశ్వర్లు**

చింతపల్లి,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):




మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారికి కనీస వేతనం 18వేలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు అన్నారు.చింతపల్లి మండలంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం 3వ రోజు సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, వేతనం18వేలు, గుర్తింపు కార్డులు, తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.వారి సమస్యలు పరిష్కరించకుండా ఇతర పనులు చేయిస్తూ వెత్తనం చేస్తున్న ప్రభుత్వాలకు రాబోయే రోజులలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు మాదుగుల సైదులు,డివిజన్ నాయకులు అలమురి మల్లయ్య, బాదపెల్లి వెంకటయ్య ,సిద్ది సైదమ్మ, మామిడి సాలమ్మ, ఎర్ర మల్ల వెంకటమ్మ, శెట్టిపల్లి పుష్ప,నేపూరి విజయ, అక్బరిబేగం, రాములమ్మ, వెంకటమ్మ, దోటి యాదమ్మ, కాటేగోని పద్మ,నల్ల రాములమ్మ, పరిషగోని పద్మ, పులికంటి సాలమ్మ, రాములమ్మ, ఎబాను,ఎస్కె బేగం, నల్లవెల్లి రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం యాదవ్ మృతి బాధాకరం

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

చింతపల్లి,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలం నరసర్లపల్లి గ్రామానికి సన్నాయిల శ్రీశైలం యాదవ్ మృతి బాధాకరం అని నల్లగొండజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం శ్రీశైలం యాదవ్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.జీవన్ దాన్ సంస్థకు అవయవదానం చేసి కుటుంబ సభ్యులు మానవత్వం చాటుకున్నారని ఎమ్మెల్యే అన్నారు.శ్రీశైలంయాదవ్ మరణించినా అవయవ దానం చేసి బ్రతికే ఉన్నట్లే అని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట చింతపల్లి మండల రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, ప్రచార కార్యదర్శి వర్కాల గ్రామ సర్పంచ్ వింజమూరి రవి, సన్నాయిల పరుశురాంయాదవ్, సిమం కృష్ణయాదవ్ఉప సర్పంచ్ తిరుగుళ్ళ శ్రీనయ్య, జల్లెల లచ్చయ్య, మేకల వెంకటయ్య, నల్ల వెంకటయ్య రాశిక విష్ణు, తొడేటి రవి,సన్నాయిల మల్లేష్; వెంకటయ్య, యాదయ్య, రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు బొద్దుపల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

# 12వరోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

చింతపల్లి,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చింతపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం26వేలు ఇవ్వాలని హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ, అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షురాలు రమాదేవి, సరిత,అంజలి, యాదమ్మ శోభ,నిర్మల,రమణ, స్వరాజ్యం, వీణ వెంకటమ్మ, పద్మ, బక్కమ్మ, విజయ, లక్ష్మి ,అలివేలు, లలిత, కౌసల్య, యాదమ్మ, పద్మ శారద, జయమ్మ, విఘ్నేశ్వరి, జయమ్మ, వీణ,శోభారాణి, రజిత, సులోచన, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిపథంలో తెలంగాణ రాష్ట్రం

**- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తుందని ప్రజల సంక్షేమ కోసం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించని పథకాలను తెలంగాణ రాష్ట్ర సర్కార్ అందిస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పటల్ స్ లో చికిత్స పొందిన 11 మంది నిరుపేదప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన రూ.3,76,000ల విలువ గల చెక్కులను శుక్రవారం నల్లగొండ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్యామ్‌సుందర్, గోపాల్‌రెడ్డి, హన్మ్భాయ్, రిటైర్డ్ వారెన్స్ సంఘం అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పత్తిపంటలను పరిశీలన పరిశీలించిన డీఏవో అనురాధ

మోటకొండూర్, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :



మండల పరిధిలోని అమ్మనాబోలు గ్రామంలో క్షేత్రస్థాయిలో ప్రతి పంటలను జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ, మండల వ్యవసాయ అధికారిని సుబ్బూరి సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ మధ్యన కురిసిన వర్షాలకు పత్తి, వరి పంటలలో చీడ పీడలను గమనించడం జరిగింది. పత్తి పూత నుండి కాయ దశలో వరి చిరుపొట్ట దశలో పత్తి పంటలో రసం పీల్చే పురుగులను గమనించి నివారణకు పసుపు, నీలం రంగు ఎరల ఎకరానికి 8 నుండి 12 అమర్చాలని, కార్టప్ హైడ్రోక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ వాటర్‌లో కలిపి పిచికారి చేయాలని, అదేవిధంగా వరిలో కాండం తొలుచు పురుగు, ఆకు ఎండు తెగులు గమనించి నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 3 గ్రాములు కలిపి పిచికారి చేయాలని, అదేవిధంగా మోతాదుకు మించి పురుగు మందులు వాడరాదని మండల రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సిరెడ్డి, రాజుశేఖర్, ఏఈవో వినీత తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు ఎమ్మెల్యే చిరు.10వేలు విరాళం

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో ఉప్పలమ్మ కాలనీలోని కమ్యూనిటీ భవనం వద్ద శాస్త్రోక్తంగా నెలకొల్పిన వినాయకుడి ఉత్సవాలకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.10వేలు నగదును విరాళంగా పంపించారు. ఈనగదును శుక్రవారం బిఆర్ఎస్ యువజన నాయకుడు నమ్ముల అనిల్‌గౌడ్ ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు ఫైళ్ల సతీష్, పంతంగి ప్రణయ్, పవన్,వసంత్,అఖిల్, ఉత్సవ కమిటీ సభ్యులు నమ్ముల కిరణ్‌కుమార్, కాసర్ల రాజు,దోర్నాల వంశీ, బండ నవీన్, సీమ శివ తదితరులు పాల్గొన్నారు

# మహిళ హక్కుల పరిరక్షణకై కదలిరావాలి

**- అక్టోబర్ 5న ఛలో ఢిల్లీ పిలుపునిచ్చిన ముల్లు లక్ష్మి**

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మహిళ హక్కుల పరిరక్షణకై అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) అక్టోబర్ 5న ఢిల్లీలో నిర్వహించతలపెట్టిన దేశవ్యాప్త నిరసన ర్యాలీనిజయప్రదం చేయాలని మహిళ లోకానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శు క్రవారం నల్లగొండ పట్టణంలోని కొమురయ్య భవన్‌లో ఐద్వా కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటా ్లడారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలపై అకృత్యాలు ఎక్కువయ్యాయని, మహిళ హకు ్కలు కాలరాయ బడుతున్నాయన్నారు. మహిళలపై రోజు రోజుకు హింస, లైంగిక దాడులు, అత్యాచారాలు తీవ్రమై పోతున్నాయన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా మహిళల రక్షణలో మార్పులేదన్నారు. పార్లమెంట్ వేదికగా మహిళ రక్షణ కోసం అనేక చట్టా లు రూపొందిస్తున్నా ఆచరణలో ప్రభుత్వాలు అమలు చేయడంలేదన్నారు. భేటి బచావో భేటి పడావో అని చెపుతున్న బిజెపి ప్రభుత్వంనేరగాళ్లకే కొము ్మ కాస్తుందన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కాపాడటం కంటే వారి హక్కులను ఎలా కాలరాయాలో బిజెపి శతవిధాలా ప్రయతి ్నసు ్తందన్నారు. మహిళలపై గౌరవం ఉంటే మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను బిజెపి ఎందుకు అరికట్టడం లేదన్నారు. మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఐద్వా తలపెట్టిన అక్టోబర్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లా వ్యాప ్తంగా మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు తుమ్మ ల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి : ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండలంలోని రాంచంద్రాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి 100 మంది గ్రామా శాఖ అధ్యక్షుడు నీలం గణేష్, అనంతుల సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పార్టీలో చేరినవారికి సరైన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో చేరినవారిలో నీలం వెంకన్న, నీలం సాయిలుగౌడ్, బొడ్డుపల్లి సైదులు, వార్డు సభ్యులు, నందికొండ సైదులు వార్డు సభ్యులు, అనంతుల యాదయ్య, సున్నపు సైదులు, మేడ కిరణ్, మేడ ఇస్తారి, మేడ ఎల్లయ్య, బొడ్డుపల్లి మహేష్, బొడ్డుపల్లి కృష్ణయ్య, నందికొండ బుచ్చయ్య,



సిల్వేరు గణేష్, సున్నపు నవీన్, కందుల పాపయ్య, చిట్టిమల్ల శంకర్, చౌగొని వెంకన్న ఉన్నారు. ఈకారక్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, సర్పంచి ప్రియాంకగణేష్, ఎంపిటిసిలు నల్లమాద వీరమ్మసైదులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల భారీ ధర్నా

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే పోరాటము తీవ్రతరం చేస్తామని ఎఐటియూసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం కొండమల్లేపల్లిలో అంగన్వాడీలు భారీర్యాలీ నిర్వహించి, వందలాది మంది అంగన్వాడీలు సెంటర్‌లో మానవహారం చేపట్టారు. ఎఐటియూసి, సిఐటియు ఆధ్వర్యంలో గత 12 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను పరి ష్కారం చేయాలని చేస్తున్న సమ్మెలో భాగంగా కొండ మల్లేపల్లి చౌరస్తాలో జరిగినసభలో మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు సమస్యలపై శాంతియుత చర్చలు జరిపి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 చెల్లించాలని ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించాలని 12 రోజుల నుండి సమ్మె




చేస్తుంటే ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం సరైన విధానం కాదన్నారు. ఉద్యమాలను అణచడానికి చూస్తే చరిత్ర క్షమించదన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ, అరుంధతి, విజయలక్ష్మి పద్మ సంపూర్ణ రజిత, విజయా, జ్యోతి, కవిత, రాధిక,చెప్పు వెంకటమ్మ సులోచన అనురాధ జయంతి పాల్గొన్నారు.

# గణనాధుల వద్ద ఎమ్మెల్యే చిరుమర్తి పూజలు

కట్టంగూర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అయిటిపాముల, రసూల్‌గూడెంలో పలు వినాయక విగ్రహాల వద్ద నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని కోరారు. నవరాత్రులు విఘ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తుల నరేందర్, చౌగోని నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

డిండి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం డిండిలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద జరుగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత 22 సంవత్సరాల నుండి మధ్యాహ్నం భోజనం కార్మికులు కనీస వేతనం రూ.26వేలుఇవ్వాలని కేరళ ప్రభుత్వం ఇస్తున్నట్టు రోజుకు రూ.600లు మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు బుష్పక లింగమయ్య,ఆ సంఘం మండల అధ్యక్షుడు,బల్మూరి లక్ష్మయ్య, చంద్రమ్మ,పద్మ,జంగమ్మ అలివేలు నాగమణి,రేనయ్య, అలివేలు, శారదమ్మ ,తదిరులు పాల్గొన్నారు.







# డిండిలో డిఎస్‌పి పర్యటన

**సమస్యాత్మక కేంద్రాల పరిశీలన**

డిండి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



డిండిలోని పలు ప్రాంతాలను శుక్రవారం దేవరకొండ డిఎస్‌పి గిరిబాబు, డిండి సిఐ సురేష్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా వారు డిండి మండలం లోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అదేవిధంగా గణేష్ నిమజ్జనం సందర్భంగా నిమజ్జన ప్రాంతాలైన డిండి ప్రాజెక్టు, బాపని కుంట ప్రాంతాలను పరిశీలించారు. వారి వెంట డిండి ఎస్ఐ దేరంగుల సైదులు, డిండి మత్స్యసొసైటీ చైర్మన్ మేకల కాశన్న తదితరులు ఉన్నారు.



# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపును ఇవ్వాలి

**పానుగోటి హనుమంతరావు**

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



గ్రామాలలో రాత్రనకా పగలనకా పేద ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపును ఇవ్వాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పానుగోటి హనుమంతరావు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులు తమ శక్తికి మించి,పరిధికి మించి వైద్యం చేయరాదని సూచించారు. ప్రాథమిక వైద్యం చేసి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్యశాలలకు పంపించాలన్నారు. మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ పాండునాయక్ మాట్లాడుతూ మాహాస్పిటల్ లో తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమం అనంతరం రాష్ట్ర, జిల్లా నాయకులను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరాజు, గౌరవ అధ్యక్షులు డిఎస్ఎన్‌చారి, వనం యాదగిరి, కృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాము, నిరంజన్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లి ముత్యాలు, అంజయ్య ,జైహింద్ పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**చిట్యాల, సెప్టెంబర్ 22,(ప్రభాతవార్త):**

గీత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో చిట్యాల మండల గౌడ కులస్తులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కులస్తుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. గీత కార్మికుల సంక్షేమం కోసం మూసి ఉన్న కళ్ళు దుకాణాలను తెరిపించిందని, నీరా ప్లాంట్ ఏర్పాటు చేసిందని తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలో కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం రూ.20లక్షల నిధులు కేటాయించామని తెలిపారు. వచ్చేనెల అక్టోబర్ 1వ తేది ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేపడతామని ఆయన తెలిపారు. చిట్యాల గౌడ సంఘం మండల అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను కలిసిన



వారిలో రెగులగడ్డ నరసింహగౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కొండలక్ష్మయ్యగౌడ్, పంతంగి కరుణాకర్‌గౌడ్, మనుకుంట్ల నాగయ్య గౌడ్, పొట్లపల్లి చిన్నస్వామిగౌడ్, బాలగోని రాజుగౌడ్‌లు ఉన్నారు.




## నవరాత్రి వేడుకలలో అన్నదాన కార్యక్రమం

**చిట్యాల, సెప్టెంబర్ 22,(ప్రభాతవార్త):**



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన పలు కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఇమ్మడి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద శివకోటి యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు తెరట్టుపల్లి హనుమంతు,పట్టణ అధ్యక్షులు వాసా విద్యాసాగర్‌లు ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## దామెర పాఠశాలలో విద్యార్థులఇక్కట్లు

### ..కనీస సౌకర్యాలు కరువు

**నాంపల్లి ,22 సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



నాంపల్లి మండలం దామెర గ్రామంలో పాఠశాల విద్యార్థుల మద్యాహ్న భోజనం అగమ్యగోచరంగా మారింది, 1నుండి 8వ తరగతి విద్యార్థులు మొత్తం 164మంది ఉన్నారు.చినుకుపడితే పాఠశాల భవనంలో నీరు నిలిచి చిత్తడిగా మారి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.సిఎం కెసిఆర్ పేద విద్యార్థులకు కోసం ప్రవేశపెట్టిన పౌష్టికాహారం నియమ నిబంధనలను విద్యాధికారులు తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థుల వసతులపై,కనీస సౌకర్యాలపై నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.నీళ్లు నిలిచిన , దుర్వాసన ఈగలు, దోమలు ఉన్నప్పటికీ అదేవాతావరణంలో విద్యార్థులు భోజనం చేయడం ఆహుతులను ఆగ్రహానికి గురిచేస్తుంది. ఈ విషయంపై సంబందిత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సూపర్వైజర్ల ఆధ్వర్యంలో పౌష్టికాహార పంపిణీ

**గు(ర)ంపోడ్, సెప్టెంబర్ 22,(ప్రభాతవార్త):**



మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల సమ్మె వల్ల సెంటర్లు మూతపడకుండా బాలంతలకు గర్భిణీలకు ఇబ్బంది తలెత్తకుండా క్లస్టర్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పాల్వాయి మైలాపురం, పార్లపల్లి మోనీంకానీగూడెం సెంటర్లలో పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొద్దిరోజుల నుండి మండలంలో మొత్తము 59సెంటర్‌లకు గాను 54 సెంటర్లలో ఆయాలు కార్యకర్తలు విధుల్లో పాల్గొంటున్నారని మిగతా ఐదు సెంటర్‌లో గర్భిణీలకు బాలింతలకు 15 రోజులకు ఒకసారి సూపర్వైజర్లు మరియు వివోఏల ఆధ్వర్యంలో పౌష్టికాహారంతో కూడినటువంటి పాలు,పప్పు, గుడ్లను బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వివోఏ పుష్ప, సైదమ్మ, గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాదవ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**చిట్యాల, సెప్టెంబర్ 22,(ప్రభాతవార్త):**

చిట్యాల పట్టణంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిధుల నుండి నిర్మించనున్న యాదవ భవనానికి శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిసల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

## అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**కేతేపల్లి, సెప్టెంబర్ 22,(ప్రభాతవార్త):**

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారికి కనీసవేతనం రూ. 26వేలు అమలు చేసి వారికి ఈఎస్ఐ, పెన్షన్ ఉద్యోగ భద్రత కనీస సౌకర్యాలు కల్పించాలని ఎన్ఎస్‌యుఐ నల్లగొండ జిల్లా అల్లి అంజన్ యాదవ్ అన్నారు. పక్క రాష్ట్రాలైన తమిళనాడు, పాండిచ్చేరిరాష్ట్రాలలో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగ భద్రత కల్పిస్తున్నారు. ముఖ్యంగా వారిలో ఎక్కువ శాతం బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలే ఉన్నారు.కాబట్టి ముఖ్యమంత్రి కెసిఆర్ వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారి దీక్షలను విరమింప చేయాలని ఎన్ఎస్‌యుఐ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్ అన్నారు.

## తహసీల్దార్‌కు సమ్మెనోటీసు అందించిన ఆశావర్కర్లు

**నాంపల్లి ,22 సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



ఈ నెల 25నుండి ఆశవర్కర్స్ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా నాంపల్లి ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనం18వేలు,ప్రమాదభీమా, అర్హులైనవారికి పదోన్నతులు,తదితర డిమాండ్‌లు నెరవేర్చాలని,వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. 25న జరిగే రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో ఆశావర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని ,హక్కులు సాధించేవరకు సమ్మె కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షురాలు ఏదుల్ల కవిత, జిల్లా కమిటి సభ్యులు కోరె లలిత, ఏదుళ్ల సునీత, సైదమ్మ, రజిత, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## గణ నాధుని దర్శించుకున్న కిషన్ నాయక్

**దేవరకొండ,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ కొర్ర తండాలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని గ్రామస్తుల పిలుపుమేరకు టిపిసిసి సభ్యులు , అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ దర్శించుకుని పూజలు నిర్వహించారు.వినాయకుడి దీవెనలతో ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవకమిటి సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. అంతకుముందు గ్రామస్తులు కిషన్ నాయక్‌కు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో మాజి సర్పంచ్ కొర్ర పాండు నాయక్, కిషన్ నాయక్, నవీన్,మోతీలాల్ నాయక్, శంకర్ నాయక్, పాండు,శ్రీకాంత్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఈ కే వైఎస్ చేయించుకోవాలి

**చిట్యాల, సెప్టెంబర్ 22,(ప్రభాతవార్త):**



ప్రభుత్వ ఆదేశానుసారం రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈకెవైఎస్ చేయించుకోవాలని డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మూడు, నాలుగు ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని అకస్మికంగా తనికీ చేశారు. ప్రతి డీలరు ప్రభుత్వ ఆదేశానుసారం ఈకెవైసిని రేషన్ దుకాణం నందు కార్డుదారుల కుటుంబ వివరాలను నమోదు చేయాల్సిందిగా సూచించారు. ఈనెల 30 తేది వరకు తెరిచి ఉంచని రేషన్ డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవకాశాన్ని రేషన్ కార్డు వినియోగదారులు ఉపయోగించుకొని ఈకెవైసి ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.

## మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం



**నడిగూడెం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** : పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్‌భవ హెల్త్ క్యాంపు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందుగా రోగనిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కోదాడ నియోజకవర్గంలో మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలకు విస్తరించామన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం నిమిత్తం రూ.2 కోట్లతో మునగాలలో వైద్యశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతిమధుబాబు, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి కళ్యాణ్‌చక్రవర్తి, డాక్టర్లు వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, లక్ష్మీప్రసన్న, వైద్యసిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## కేసిఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తుంది :మంత్రి జగదీశ్వర్‌రెడ్డి







**రామన్నపేట, సెప్టెంబరు22 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో నెంబర్ 1 స్తానంలో ఉందని విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఇస్కిళ్ళ గ్రామంలో సుమధుర ఫౌండేషన్ వారు 2కోట్ల రూపాయలతో నిర్మించిన శ్రీ గుండా సత్తయ్యస్మారక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, పైళ్ళ శేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత ఊరును అయిన వారిని మర్చిపోతున్న ఈ రోజుల్లో పుట్టిన ఊరిపై మమకారంతో కార్పొరేట్ పాఠశాలలకు తలదన్నే విధంగా తన తండ్రి పేరు మీద ప్రాదమిక ఉన్నత పాఠశాల భవనంను నిర్మించడం అభినందనీయ మన్నారు. కన్న తల్లితో సమానమైన సొంత ఊరు అనుభందం పేగు బంధం లాంటిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్యను అందించడానికి 1000 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పైళ్ళ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిన పాఠశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయన్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం, జడ్పిటిసి పున్న జగన్మోహన్, డిఇవో నారాయణరెడ్డి, ఆర్‌డివో జగన్నాదం, తహశీల్దార్ లాల్‌బహదూర్, ఎంపిడివో జలందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మదర్‌డయిరి డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రాజవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండలాద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండలాద్యక్షులు తిమ్మాపురం మహేందం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండలాద్యక్షులు బొక్క మాదవరెడ్డి, గ్రామ సర్పంచ్ బందెల యాదయ్య, ఎంపిటిసిలు వేమవరపు సుదీర్‌బాబు, గాదె పారిజాత, దోమల సతీష్, సర్పంచ్‌లు గుత్తా నర్సిరెడ్డి, అప్పం లక్ష్మినర్సు, పిట్ట క్రిష్ణారెడ్డి, మండల కార్యదర్శి పోశబోయిన మల్లేషం, జిల్లా ఆత్మ కమిటి డైరెక్టర్ ఆవుల నరేందర్, ఫౌండేషన్ సభ్యులు కేవి రావు, జి నవీన్‌కుమార్ ఉన్నారు.

## సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : జెడ్‌పి వైస్ చైర్మన్ పెద్దులు

**త్రిపురారం, 22 సెప్టెంబర్, ప్రభాతవార్త:** ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజా సేవలకు అంకితం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాల సమావేశ మందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయించిన నిధులను పారదర్శకంగా, ప్రాధాన్యత పద్దతిలో వినియోగించుకుని సత్ఫలితాలు సాధించాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంఉన్నందున వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉంటూ స్థానిక ప్రజా ప్రతనిధులను సమన్వయం చేసుకుంటూ ప్రస్తుతం గ్రామాలలో నిర్వహిస్తున్న స్వఛ్చ హై సేవా కార్యక్రమాలలో పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతకుముందు ఎంపిపి అనుముల పాండమ్మ మాట్లాడుతూప్రస్తుత వానాకాల సీజన్‌లో బోర్లు, బావులు, చిన్ననీటి వనరుల కింద సాగు చేసిన వరిపంటలను కాపాడేందుకు విద్యుత్ సమస్యలేకుండా చూడాలన్నారు. అనంతరం ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అంకితభావంతో సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా చూడాలన్నారు. సమస్యల పరిష్కారం సమాజిక బాధ్యతగా వ్యవహరించి నిబద్దదతో వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా రూపొందించిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్షయ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జెడ్పీటిసి ధనావత్ భారతి మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారం పట్ల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో తలెత్తిన సమస్యలపట్ల పెద్ద దేవులపల్లి ఎంపిటిసి అంబటి రాము సమావేశంలో ప్రస్తావించగా ఏఈ మోహన్‌గాంధీ పొంతనలేని సమాధానం చెప్పడంతో ఎంపిపి కలుగజేసుకుని సమస్య పరిష్కారానికి ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలిద్దామన్నారు. అనంతరం నూతనంగా తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన గాజుల ప్రమీలను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, డిసిసిబి డైరెక్టర్ దనావత్ జయరాం నాయక్, ఎంపివో దూపాటి భిక్షంరాజు, మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్ శంకర్, వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్, ఏఈలు రవీంరద్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, ఏపిఎం ఎస్ అశోక్ కుమార్, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఎక్సైజ్ ఎస్ఐ సతీష్, పశువైద్యులు డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, ఇంచార్జ ఏపివో కృష్ణ నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు షేక్ ఫరీదా బేగం, నాగమణి, విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.




### నా ఎదుగుదలను ఓర్వలేకనే

# అనేక అడ్డంకులు

- ఎమ్మెల్యే ప్రోద్భలంతో పోలీసుల అత్యుత్సాహం
- కనగల్ మండల ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి
- కార్యకర్తల పట్ల బెదిరింపులు మానుకోవాలి
- చట్టం అందరికి సమానమే సంగతి గుర్తెరగాలి

పిల్లి రామరాజు యాదవ్




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ నియోజకవర్గ పరిధిలో ప్రజల వద్దకు, వినాయక విగ్రహాల దగ్గరకు వెళ్తున్న క్రమంలో పోలీసులు అనేక ఆటంకాలు సృష్టిస్తూ, రాజకీయ ప్రోద్భలంతో అడ్డుపడుతూ, నన్ను నా కార్యకర్తలను బెదిరిస్తున్న కగనల్ మండల ఎస్ఐ మరియు పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్‌కె ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు పిల్లిరామరాజు యాదవ్ డిమాండ్ చేశారు కనగల్ మండల కేంద్రంలో జరిగిన ఘటనపై శుక్రవారం స్థానిక నల్లగొండ డిఎస్పి శ్రీధర్‌రెడ్డి కనగల్ మండల ఎస్సై అంతిరెడ్డిపై ఇతర పోలీసులపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈసందర్భంగా పిల్లిరామరాజు యాదవ్ మాట్లాడుతూ ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి నల్లగొండ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సంసిద్దులుగా ఉన్న వివిధరాజకీయ పార్టీల నాయకులందరూ ప్రజలకు విగ్రహాలు ఇప్పించి ఉన్నారన్నారు. నేను కూడా నల్లగొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలకు, పట్టణ పరిధిలోని వివిధవార్డుల ప్రజలకు విగ్రహాలు ఇప్పించి ఉన్నాను. నాకార్యక్రమాలకు అంతరాయం కలిగించిన కగనల్ మండల ఎస్సై అంతిరెడ్డి మరియు అక్కడ డ్యూటిలో ఉన్న ఇతర పోలీస్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకొని, నా కార్యకర్తలకు రక్షణకల్పించాలని డిమాండ్ చేశారు. నా కార్యక్రమాలను చట్టంపై గౌరవం ఉంచి కొనసాగిస్తానని అందుకు నల్లగొండ నియోజకవర్గంలోని పోలీస్ శాఖ వారికి తగిన సూచనలు చేస్తూ నా కార్యక్రమాలకు సహకరించాల్సిందిగా కోరుచున్నాను.

## 25న కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి



**- సిపిఎం జిల్లా కార్యదర్శి నాగార్జునరెడ్డి**

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ఈనెల 25న సూర్యపేట జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి కోరారు. శుక్రవారం నేరేడుచర్లలోని సిపిఎం కార్యాలయం అరిబండి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ కార్యకర్తలకే దక్కుతున్నాయని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించకుండా కేవలం బిఆర్ఎస్ మండల, జిల్లా స్థాయి నాయకుల ఇండ్లలోనే లబ్ధి దారుల లిస్ట్ తయారవుతుందని ఆయన ఆరోపించారు. అర్హులకు కాకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇవ్వడాన్ని సిపిఎం పార్టీ ఖండిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళ బిల్లును కేవలం రాజకీయ లబ్ది కోసమే తీసుకొచ్చిందని, రానున్న ఎన్నికలలో బిజెపి ఓటమి తప్పదనే భయంతో ముందస్తుగానే బిల్లు తీసుకొచ్చిందన్నారు. జనగణన నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే బిల్లు అమలవుతుందని షరతులు విధించిందని, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే 2024 ఎన్నికలలో మహిళ రిజర్వేషన్ల బిల్లు అమలయ్యే చూడాలన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, కుంకు తిరపతయ్య, మర్రి నాగేశ్వరరావు, పాతూరి శ్రీనివాసరావు, పటాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా కొనసాగుతున్న జిల్లాస్థాయి క్రీడలు



-పలు విభాగాల్లో సత్తా చాటిన విద్యార్థులు

మిర్యాలగూడ రూరల్,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : విద్యార్థి దశ నుండి వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి అండర్-17 స్పోర్ట్స్ మీట్ మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం రసవత్తరంగా కొనసాగుతోంది. మహాత్మజ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల సంస్థ అధ్వర్యంలో జిల్లాలోని 12 పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు నిర్దేశిత విభాగాల్లో ఫిజికల్ డైరెక్టర్ ఇందిర అధ్వర్యంలో అధ్యంత ఉత్సాహ భరితంగా సాగింది. క్రీడల అతిథ్య పాఠశాల ప్రిన్సిపల్ కె.నర్సింహారెడ్డి పర్యవేక్షణలో క్రీడాకారులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. శుక్రవారం నిర్వహించిన క్రీడల్లో క్యారంబోర్డు క్రీడలో ప్రథమ బహుమతి అప్పాజీపేట పాఠశాలకు చెందిన స్పందన, కె.ఇందు ద్వితీయ బహుమతి దేవరకొండ పాఠశాలకు చెందిన భవాని. చదరంగం విభాగంలో ప్రథమ బహుమతి మోటకొండూర్ పాఠశాలకు చెందిన మధుప్రియ, ద్వితీయ బహుమతి చందుపట్ల పాఠశాలకు చెందిన సాయి జాహ్నవి, కబడ్డీ క్రీడల్లో దామరచర్ల-మునుగోడుకు చెందిన విద్యార్థులు సెమీఫైనల్‌కు చేరుకోగా, వాలీబాల్ క్రీడల్లో సింగిరెడ్డిపాలెం, అనంతగిరి పాఠశాలలకు చెందిన విద్యార్థులు సెమీఫైనల్‌కు, ఖోఖో క్రీడలో మద్దిరాల, దేవరకొండ పాఠశాలకు చెందిన విద్యార్థులు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నట్లు పిఇటి శాంతి, ఉపాధ్యాయురాలు సరళకు తెలిపారు. ఆయా పాఠశాలలకు చెందిన శిక్షకుల ప్రత్యేక పర్యవేక్షణలో క్రీడాకారులు నియమ నిబంధనలు పాటించి, క్రీడా స్పూర్తితో క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని, శనివారం జరిగే క్రీడల ముగింపు రోజు నిర్దేశిత విభాగాల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం ఉంటుందని ప్రిన్సిపల్ కె.నర్సింహారెడ్డి తెలిపారు.



# జూనియర్ సివిల్ జడ్జిగా రాజాపేటకు చెందిన శ్రీలత ఎంపిక



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేటకు చెందిన ఆకిరెడ్డి రమేష్ సరళ పెద్ద కుమారుడు బాలరాజు భార్య బండారి శ్రీలత వనపర్తి కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్‌గా నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సామాన్య కుటుంబంకు చెందిన శ్రీలత పట్టుదలతో భర్త కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో తన లక్ష్యాన్ని చేరుకొని అనేక మందికి ఆదర్శంగా నిలిచింది. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చును అనే నానుడికి మరొకసారి శ్రీలత నిరూపణ చేసింది. హోటల్ రమేష్ కుటుంబానికి చెందిన శ్రీలత జడ్జిగా ఎంపిక కావడం పట్ల రాజాపేట మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు, యువకులు అందరూ శ్రీలతను ప్రత్యేకంగా అభినందించారు. రాజాపేటకే గర్వకారణమని కొనియాడారు.

# మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త : అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా మండల పరిషత్ కార్యాలయంను శుక్రవారం తనిఖీ చేశారు. ప్రధానంగా పీఆర్ అండ్ ఆర్డీ చేపడుతున్న కార్యక్రమాల గురించి రివ్యూ నిర్వహించడం జరిగింది. నూతనంగా మంజూరు అయిన గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. హరితహారంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రతి రోజు పారిశుద్య పనులు చేపట్టాలని, కంపోస్టు షెడ్ నందు ఎరువుల తయారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ పద్మావతి, ఏఈ సునీత, సూపరిడెంట్ విక్టర్ జోష్, ఏపీఓ రమేష్, ఏపీఎం కిరణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఈసీ, టీఏఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన భార్యాభర్తలు దశదినకర్మల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల



వలిగొండ, ప్రభాతవార్త : మండలంలోని నాగారం గ్రామంలో వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్‌కు గురై బండ అంజయ్య జంగమ్మ భార్యభర్తలు మృతిచెందగా శుక్రవారం జరిగిన దశదినకర్మలో భువనగిరి శాసనసభ్యుడు పైళ్ళ శేఖర్‌రెడ్డి పాల్గొని ఆయన కుటుంబసభ్యులను ఓదార్చి రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా తుర్కపల్లి సురేష్ నూతి రమేష్‌రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి, వలిగొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి



అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్, గొల్నేపల్లి సర్పంచ్ గూడూరు శివశాంతిరెడ్డి, బొళ్ళ శ్రీనివాస్, బర్ల నాగార్జున, గంగదారి రాములు, వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్, మైసొళ్ళ సత్యం, ఎం.డీ.సలీం, మాజీ ఎంపీపీ శ్రీరామ్, నాగరాజు, మృతుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబి జెండాతో తెలంగాణ ప్రజల జీవితాలో వెలుగులు : ఎమ్మెల్యే



దేవరకొండ, 22సెప్టెంబర్,ప్రభాతవార్త: గులాబి జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండల జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీనుంచి 50మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలను కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి చూసి ప్రజలు పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతి కార్యకర్తకు గులాబి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సిఎం కెసిఆర్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని ,ప్రజల కళ్లల్లో ఆనందం నింపడంకోసం సిఎం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య, జెడ్పీటిసి కేతావత్ బాలు, పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య,మాజీ చైర్మన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కేశవులు, కోఆప్షన్ సభ్యులు పాషా, వడత్య బాలు, బషీర్, బావోజీ ,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌లను విడుదల చేయాలి



ఎస్ఎఫ్ఐ ఉమ్మడి రాష్ట్రాల మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేశం

భువనగిరి, ప్రభాతవార్త : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్‌ను విడుదల చేయాలని ఫీజు దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు తెలంగాణలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో ప్రభుత్వం స్కాలర్షిపులు విడుదల చేయక నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థి జీవితాలతో ఆటలు ఆడుతున్నారని అన్నారు. ఐదు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ప విడుదల కాకపోతే కాలేజీలు మూతపడాల్సిన పరిస్థితి వస్తుందని, దయనీయమైన స్థితిలో కళాశాల యాజమాన్యాలు ఉన్నాయని వారు అన్నారు. ఈ యొక్క ఫీజు దీక్ష కార్యక్రమానికి వందలాది మంది విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్, ప్రజా సంఘాల నాయకులు, ప్రైవేటు జూనియర్ కళాశాలల జిల్లా అసోసియేషన్ జిల్లా నాయకులు సింగన బోయిన మల్లేశం, మధిర మల్లేశం, దరి పెల్లి ప్రవీణ్, బర్ల బిక్షం శ్రీధర్ గౌడ్, వెంకటేష్, పిట్టల డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేష్ డిగ్రీ, జూనియర్ కళాశాల యాజమాన్యాలు దీక్షకు సంఘీభావం తెలియజేసి దీక్ష విరమణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్రు అనిల్, వనం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల రాహుల్, మేకల జలంధర్, ఎస్ఎఫ్ఐ వివిధ మండలాల నాయకులు బుగ్గ ఉదయ్ కిరణ్, గోల్కొండ సతీష్, భవాని శంకర్, పెరుపొంగ ఆకాష్, మణిదీపశాంత్, గైని సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి చెవి ముక్కు డాక్టర్ల రాష్ట్రస్థాయి 8వ సదస్సు

మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

చెవిముక్కు గొంతు విభాగం డాక్టర్ల రాష్ట్రస్థాయి 8వ సదస్సు తొలిసారిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 23,24 తేదీల్లో స్థానిక ఎన్నెస్సీకన్వెన్షన్‌హాల్లో నిర్వహిస్తున్నట్లు ఏఓఐటిఎస్ సౌత్‌జోన్ ప్రెసిడెంట్, సదస్సు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ శేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ డాక్టర్స్‌కాలనీలో గల శేఖర్‌రెడ్డి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23న రాష్ట్ర సదస్సుకు తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది రాష్ట్ర సదస్సు రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందని, మిర్యాలగూడ పట్టణంలో తొలిసారిగా రాష్ట్ర సదస్సు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 500 మంది డాక్టర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. డాక్టర్లతో పాటు ఈఎన్‌టి పిజిమెడిసిన్ చదివే విద్యార్థులు విధిగా ఈ సదస్సుకు హాజరై ఏదైనా ఒక సబ్జెక్టు గురించి సమగ్ర వివరాలతో వైద్య నిపుణుల సమక్షంలో ప్రజెంటేషన్ ఇస్తారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటైన తదుపరి హైద్రాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో రాష్ట్ర సదస్సులు జరిగాయని




తెలిపారు. తెలంగాణ రాష్ట్రస్థాయి 8వ సదస్సుకు వైద్య విభాగానికి చెందిన ప్రముఖ ప్రొఫెసర్లు, హెచ్‌ఓడిలు హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి సదస్సులోహాజరైన డాక్టర్లు, పిజి విద్యార్థులు ఆపరేషన్ చేసే విధానం పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుతో మిర్యాలగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు, మిర్యాలగూడ పట్టణంలో అత్యాధునిక నూతన టెక్నాలజీ పరికరాలతో చెవిటి, మూగ, గొంతులలో మెరుగైన వైద్య సేవలు అందుతున్న విషయం తెలుస్తుందన్నారు. ఆయన వెంట డాక్టర్లు రాకేష్, నాగవర్ధన్‌రెడ్డి, వంశీలున్నారు.

# రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో,నియోజకవర్గ వ్యాప్తంగా అన్నదాన కార్యక్రమం

మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి సహకారంతో శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 3,5,26,40,41,45 సంతోష్‌నగర్, ఎన్ఎస్‌పి క్యాంపు, నియోజకవర్గ వ్యాప్తంగా దామరచర్ల మండలంలోని నర్సాపురం, వేములపల్లి మండలంలోని అమనగల్లు, మాడ్గులపల్లి మండలంలోని చిరుమర్తితో పాటు పలు గ్రామాల్లో, అడవిదేవులపల్లి మండలంలోని పలు తండాల్లో గణేష్ మండపాల వద్ద వేలాది మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా డిసిసి అధ్యక్షులు



శంకర్‌నాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఆరీఫ్, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, పొదిల వెంకన్నయాదవ్, నర్సింహ్మారెడ్డి, తలకొప్పుల సైదులుమాదిగ, మెరుగు శ్రీనివాస్, జానపాటి రవి, కుక్కల సురేష్, కిరణ్, అజయ్‌కుమార్, సోషల్‌మీడియ కన్వీనర్ కదారి వెంకట్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువల్లో పేరుకపోయిన చెత్తాచెదారం..కాలువలో దిగి నిరసన తెలిపిన -మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

పట్టణంలో పారిశుద్యం అధ్వాన్నంగా ఉందని, మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి పారిశుద్యం అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు పలు అవస్థలు పడుతున్నారని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రధాన మురికి కాలువను పరిశీలించారు. చెత్తా చెదారంతో నిండిపోయి ఉండడంతో అందులో దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గాంధీనగర్, సీతారాంపురం, షాబునగర్, ముత్తిరెడ్డికుంట, హనుమాన్‌పేట మురికి కాలువల్లో చెత్తాచెదారం పేరుకపోయి దుర్వాసన వస్తుందని ఆరోపించారు. పారిశుద్యం అస్తవ్యస్తంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే మురికి కాలువల్లో చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమిడాల పరుశురాములు, ఎండి



అంజాద్, గోవర్ధన, దేశిరాంనాయక్, మాధవరెడ్డి, సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మండలి చైర్మన్ గుత్తాపై విమర్శలు చేయడం సరైంది కాదు

మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సరైంది కాదని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలగాణ ఉద్యమ సమయంలో పార్లమెంట్‌లో



పోరాటం చేశారని, పెప్పర్ స్ప్రే చేసినప్పుడు ఎదుర్కొని అస్వస్థతకు గురయ్యాడని గుర్తు చేశారు. సమాజంలో మానవత్వం కనుమరుగు అవుతుందని, కుటుంబంలో ఎవరైనా చనిపోతే బంధువులు భోజనం పెడితే అత్మీయత పెరుగుతుందని, అ కోణంలో చెప్పారని తెలిపారు. బిఆర్ఎస్ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు పట్టణంలో తిరగరని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు విమర్శలు మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మన్నెం లింగారెడ్డి, ఎండి ఖాదర్, మగ్దూంపాషా, అమృతం సత్యం, గోవింద్‌రెడ్డి, సైదిరెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

విద్యార్థులు విద్యతో పాటు శారీరక దృఢత్వం, మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెంపొందించే దుక క్రీడల్లో రాణించాలని రాష్ట్రఆ గ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. మహాత్మాజ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాసంస్థల అధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్ 17 క్రీడలకు ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభకనపరిచి జాతీయస్థాయికి ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.నర్సింహ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఇందిర, పిఈటి శాంతి, ఉపాధ్యాయురాలు సరళ, స్థానిక సర్పంచ్ మాలోతు అంజమ్మ, ఎంపిటిసి సుజాతబాలునాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, ఉపసర్పంచ్ మురళి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీలో చేరిన టెక్నో డిడిఐటి చైర్మన్ దామోదర్

నాగారం 22 (ప్రభాతవార్త)



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన టెక్నో డిడిఐటి చైర్మెన్ వంగూరి దామోదర్ ఎంపిటిసి చింతారెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు వివిధ పార్టీల నుండి దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన లింగయ్య, పెద ఉప్పలయ్య, అవిలయ్య, లింగమల్లు, రమేష్, చిన్న ఉప్పలయ్య, పవన్, సైదులు, రాజు, నరసింహా, సోమయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)



పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం మద్యాహ్న భోజన కార్మికులు మానవహారం చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మద్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ డ్రాప్స్ తగ్గించాలని లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2001 సంవత్సరంలో ప్రారంభించిన మద్యాహ్న భోజన పథకం విజయవంతం కావడంతో వంట కార్మికుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి సయీద్, జేరిపోతుల విజయలక్ష్మి, డి.సరళ, వెంకాయమ్మ, సైదమ్మ, దేవమ్మ, మదీనా, గోవిందమ్మ, అరుణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలను పరిరక్షించాలి, దినేష్ అధ్వర్యంలో అన్నదానం

మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

ప్రాచీన సంప్రదాయాలను కొనసాగిస్తూ పరిరక్షించాలని మిర్యాలగూడ బిఆర్ఎస్ పట్టణ యూత్ వైస్‌ప్రెసిడెంట్ యర్రమాళ్ల దినేష్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 10,37వ వార్డు ముత్తిరెడ్డికుంటలోని మూడు ఏరియాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద దినేష్ అధ్వర్యంలో సుమారు 5వేల మందికి



పైగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేషనవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు. ప్రతి అలయానికి ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. పరమత సహనం పాటిస్తూ ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు లక్ష్యంతో పనిచేయాలి సాంకేతికతను సద్వినియోగం

## ఎస్పీ రాజేంద్రప్రసాద్

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

పోలీసులు తమ విధుల్లో బాగంగా లక్ష్యంతో పనిచేయాలని సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం స్తానిక పోలీస్ స్టేషన్‌లో తనికీ నిర్వహించారు. సిబ్బంది యొక్క టర్న్ ఔట్‌ను, సిబ్బంది కిట్టు ముందుగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాదితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న, సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఖాళీ బిందెలతో నిరసన

తుంగతుర్తి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీరు గత కొన్ని రోజులుగా సరఫరా కాకపోవడంతో పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధుల తీరుకు నిరసనగా శుక్రవారం గృహలక్ష్మి చెక్కులు పంపిణీకి వస్తున్న ఎమ్మెల్యేకు మహిళలు, యువకులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపేందుకు ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు యువకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు తీరుకు మహిళలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నీళ్లు రావడం లేదని ఎమ్మెల్యేకు తమ బాధను చెప్పుకోవడానికి వస్తే పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. మంచినీళ్లు రావడం లేదని ఎన్నిసార్లు అధికారులకు గ్రామపంచాయతీకి చెప్పిన పట్టించుకోకపోవడంతో తాము



నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు.

## వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలి

సూర్యా పేట,సెప్టెంబర్22ప్రభాతవార్త;

గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రప్రాకర్ అన్నారు. విద్యానగర్ లో వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రప్రాకర్ ఇంటి వద్ద నెలకొల్పిన బంకమట్టి వినాయక విగ్రహం వద్ద శుక్రవారం నాడు జరిగిన కుంకుమ పూజలలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రప్రాకర్ ముఖ్య అతిధిగా విచ్చేసి మహిళలకు చీరలు, పసుపు కుంకుమలను వాయినంగా ఇచ్చారు. అనంతరం కామ్లేకర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రప్రాకర్ పాల్గొని భక్తులకు, వార్డు ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పంపిణీ చేసిన మట్టివిగ్రహాలను విద్యానగర్ లో పలుచోట్ల నెలక ొల్పినట్లు చెప్పారు. పర్యా వ రణ పరిరక్షణ కోసం మట్టి వినా యక విగ్రహాలనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో రాచకొండ శ్రీనివాస్, వాంకుడోతు వెంకన్న, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, వుల్లి రామాచారి, యాదా కిరణ్, పోతుగంటి మల్లికార్జున్, తెరటపల్లి సతీష్, మంచాల శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, వంగవీటి రమేష్, మిర్యాల శివకుమార్, కామ్లేకర్ హరిప్రసాద్, కామ్లేకర్ శ్రీకాంత్, కామ్లేకర్ భారతి, ఈటూరి లక్ష్మిదుర్గ, పోతుగంటి సునీత, మంచుకంటి కవిత, మేడిగ ఉమ, చంద్ర, ఎలగందుల స్వరూప, బిక్కుమళ్ల సునీత, కూరెళ్ల ఝాన్సి, కక్కిరేణి శిరీష, నల్లపాటి అనురాద తదితరులు పాల్గొన్నారు.



## నూతన అధికారులకు ఘన సన్మానం

త్రిపురారం,22సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండల నూతన తహసీల్దార్‌గా గాజుల ప్రమీల,ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కైగూరి వీరశేఖర్‌లను శుక్రవారం ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి.నరేందర్‌ల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు,నాయకులు వారివారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధిలో అధికారులుగా బాధ్యతలు పారదర్శకంగా నిర్వహించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని, అందుకు తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, నాయకులు రాంచంద్రయ్య, కామర్ల జానయ్యపామోజు వెంకటాచారి,బాల్తి శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

తిరుమలగిరి సాగర్, సెప్టెంబర్ 22, ప్రభాతవారః

మ ండలంలోని నాయకునితండాలో నాట్కో ట్రస్టు అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ చేతుల మీదుగా అందజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నాట్కో ట్రస్టు నోట్ పుస్తకాలు అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం అయన నాట్కో ట్రస్టుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాట్కో ట్రస్టు సిబ్బంది జీఎల్ఎన్‌రావు, చిననాయక్, నాగమణి, కాశయ్య, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.



## ఇండ్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వండి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్‌పోచంపల్లి మండలంలోని శ్రీబస్వలింగేశ్వర స్వామి కాలనీ వాసులు శుక్రవారం తహసిల్దార్‌కు ఇండ్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ .. 1999వ సంవత్సరంలో ఆనాటి మాజీ హోం శాఖ మంత్రి దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి పేద వర్గాల ప్రజలకు ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని దళిత, నిరుపేద, బడుగు, బలహీన వర్గాల నిరుపేదలకు 214 ప్లాట్‌లు ఇవ్వడం జరిగిందని, ఆనాడు ఆర్ధిక ఇబ్బందుల వలన కొంతమంది ఇండ్లు కట్టుకోలేకపోయారని, వారు ఇప్పుడు కట్టుకుందామనుకుంటున్నారని తెలిపారు.ఈ విషయాన్ని గతంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులకు, ఉన్నత అధికారులకు తెలియజేశామని, కావున నిరుపేద ప్రజలకు ఇండ్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో రూగంటి రమేష్, మెరుగు ఎతినందమ్, పొతగళ్ళ ధానయ్య, గొళి యాదగిరి, మెరగు శశికళ, మందాస్ లక్ష్మీనారాయణ, జినుకల స్వరూప, గొరిగె పుష్ప, చెక్క హంసమ్మ, పోనమోని సహదేవ్, వడ్డబోయిన జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# వచ్చే ఎన్నికల్లో సంకినేని గెలవాలని హోమం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర అద్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరావు సూర్యాపేట ఎమ్మెల్యేగా పోటీ నిలుచుని బారీ మోజార్టీతో గెలవాలని బీజేపీ మండల యువ నాయకులు తూముల సాయి మండల కేంద్రంలోని సీతారాంపురం గణేష్ మండలం వద్ద శుక్రవారం బీజేపీ నాయకులుతో కలిసి ప్రత్యేక హోమం పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ సెల్ మండల అద్యక్షులు ఆరె ప్రభాకర్, నాయకులు ఒగ్గు వినోద్, ఒగ్గు పరమేష్, చిన్నపంగి నాగరాజు, ఒగ్గు వేణు, సాయి, సంతోష్, మదు, విజయ్, సందీప్, రాజు, రఘు, పేతురు పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

అన్నదానం మహాదానమని సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల నాయకులు ఆర్తి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మం డల పరిధిలోని దూపహాడ్ గ్రా మం లోని సంతోష్ నగర్‌లో ఏర్పాటు చేసి న గణపతి విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాలలో బాగంగా మహిళల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరు భక్తి బావం కలిగి ఉండాలని తెలిపారు. సుమారు 700 మందికి అన్నదానాన్ని అందించారు.



# ట్రాక్టర్ బైక్ ఢీకొని ఒకరు మృతి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని సింగారెడ్డిపాలెం గ్రామం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన దూత సైదులు 32 అనే వ్యక్తి ద్విచక్ర వాహనం సిడి డీలక్స్‌పై తన స్వంత పనిమీద గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో సింగారెడ్డిపాలెం గ్రామశివారులోని ములమలుపు వద్దకు చేరుకునే సరికి ట్రాక్టర్ డ్రైవర్ తన ట్రాక్టర్‌ను అతి వేగంతా అజాగ్రత్తగా నడిపి మృతుడు సైదులు మోటార్ సైకిల్‌కి ఢీ కొనగా అక్కడికక్కడే సైదులు మృతి చెందాడు. మృతుని తల్లి దూత యశోద పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## కెసిఆర్ పాలనలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు

అడ్డగూడూరు 22 ప్రభాతవార్త

మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ అభివృద్ధి పితామహుడని తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని పేర్కొన్నారు. ప్రతి పల్లెకు అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంజయ్య, జడ్పిటిసి జ్యోతి, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రావు, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::**

తెలంగాణ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అదేవిధంగా బేషరత్తుగా విడుదల చేయాలని శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి సింహద్వారం నుండి పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభిస్తూ చంద్రబాబు నాయుడును విడుదల చేసేంతవరకు ఉద్యమాన్ని ఉధృత పరుస్తామని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గ కో.ఆర్డినేటర్ రేగు బాల నరసయ్య తెలియజేశారు. శుక్రవారం సింహద్వారం ముందు పోస్టు కార్డు పెట్టి పూజలు నిర్వహించి ప్రజల చేత పోస్ట్ కార్డులు నేను సైతం బాబుతో అనేటువంటి టైటిల్‌తో రాపిచ్చి గడపగడప తిరుగతూ రాయించడం జరిగింది. ఈ సందర్భంగా బాలనర్సయ్య మాట్లాడుతూ .. ఎంతో మందికి వెలుగునిచ్చినటువంటి రెండు తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపించినటువంటి సాంకేతిక విద్యను పేదలకు అందించి ఉన్నత ఉద్యోగాలను పొందడంలో కృషి చేసినటువంటి ఒక విజనరీ లీడర్‌ను జైల్‌లో పెట్టి ఒక ఆర్థిక నేరగాడు ఈ రోజు ప్రజల్లో తిరుగుతున్నాడని చెప్పేసి రాబోయే రోజుల్లో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ నరసింహాగౌడ్, కళ్ళెం బాబురావుగౌడ్, యాదగిరిగుట్ట పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్‌గౌడ్, మోటకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు అనంతుల నరసింహారెడ్డి, గడ్డం అంజయ్య, రాజాపేట మండల పార్టీ అధ్యక్షుడు శీలం శ్రీనివాస్‌రెడ్డి, ఆలేరు పట్టణ శాఖ అధ్యక్షుడు రాచర్ల నరసింహులు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ సతీష్, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుండా భాస్కర్, చొల్లేరు భిక్షపతి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

**గుండాల, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 168లోని ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి పేదలకు పంపిణీ చేయాలని సీపీయం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో గుండాల మండల తహసిల్దార్ కార్యాలయం ముందు అర్హులైన పేదలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వ్యవసాయ భూముల ధరలు పెరిగి అమ్మె వారు లేక భూమి ఇవ్వలేకపోయామని చెబుతున్న ప్రభుత్వం గుండాలలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. గుండాలకు చెందిన నిరుపేద దళిత కుటుంబాలు 2007 నుండి కబ్జాలో ఉంటూ చెట్లు, మెట్లు తొలగించి సేద్యం చేసుకుంటుండగా ప్రభుత్వ భూమి మీద కన్నేసిన కొందరు భూస్వాములు అక్రమ కబ్జాలు పెట్టి దొడ్డిదారిన పట్టా సర్టిఫికెట్లు పొందుతున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక మండల తహసిల్దార్, గిర్దావర్, సర్వేయర్ సంబంధిత అధికారులు వెంటనే సదరు భూములను స్పందించి ఇట్టి ప్రభుత్వ భూమి సందర్శించి హద్దులు నిర్ణయించి అర్హులైన వారికి భూమి పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నెపర్తి నర్సమ్మ, శోభ, అనిత, సైదమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, ముత్యాల, అనసూర్య, జ్యోతి, రేణుక, మరియమ్మ, రామలక్ష్మి, శంకరమ్మ, స్వప్న, పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు సామజిక సేవలో పాలుపంచుకోవాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

నరేంద్రమోడి 73వ జన్మదిన సందర్భంగా నిర్వహించబడుతున్న వివిధ కార్యరకమాల్లో భాగంగా శుక్రవారం భారతీయ జనతా యువమోర్చా యాదాద్రిజిల్లా ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రథసారథి పి.వి. శ్యాంసుందర్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ, రక్తదానం ప్రమాద బాధితుల ప్రాణాలు నిలబెడుతుంది కాబట్టి అందరూ మానవత్వంతో రక్తదానం మహాదానంగా భావించి ప్రతి ఒక్కరు సామాజిక సేవలో పాలుపంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, సుధగాని హరి శంకర్, పల్లెపాటి సత్యనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏలూరు శ్యామ్, జిల్లా అధికార ప్రతినిధి రాజు విజయం జిల్లా ప్రధాన కార్యదర్శి కమటం ప్రశాంత్, జిల్లా కార్యదర్శి ఏడుముల్ల ఆంజనేయులు, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ నరేందర్ నాయక్, రాగుల శేఖర్ బీజేవైఎం మండల అధ్యక్షుడు పాముల ప్రవీణ్, మేకల పాండు, అకుల శ్రీను, భాను, కార్తిక్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## వాసాలమర్రి గ్రామ పునర్నిర్మాణంపై అధికారులతో సమీక్ష

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రి గ్రామ పనర్నిర్మాణంలో భాగంగా గత వారం అధికారులకు అప్పగించిన పనులను జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం నాడు వాసాలమర్రి గ్రామంలో సమీక్షించారు. గ్రామం పునర్నిర్మాణంలో భాగంగా ఇండ్లు కూల్చివేయుటకు, స్థలాలు చదును చేసేందుకు ఈ వారంలో నోటిఫికేషన్ ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకుల శ్యాంసుందర్, జిల్లా పంచాయితీ అధికారి సునంద, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, పంచాయితీ రాజు ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈ. శంకరయ్య, మిషన్ భగీరథ ఈఈ. కరుణాకరన్, విద్యుత్ శాఖ డీఈ మల్లిఖార్జున్, డి ఎల్ పి ఓ యాదగిరి, తహసిల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీవో సరిత, ఎంపీఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## భారత ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానశిభిరం

**వలిగొండ, ప్రభాతవార్త :**

భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా శుక్రవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు పాల్గొని మాట్లాడుతూ .. ప్రధాని నరేంద్రమోడీ 73 సంవత్సరాలు పూర్తి చేసుకుని 74వ యేటకు ప్రవేశించారని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించి మరోసారి మోడీని ప్రధానిని చేస్తే భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నాగెల్లి సుధాకర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రేగూరి అమరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్‌గుప్త, దంతూరి సత్తయ్య, రాష్ట్ర నాయకులు సీ.ఎన్.రెడ్డి, పిట్టల అశోక్, నకిరేకంటి మొగులయ్య, రాచకొండ క్రిష్ణ, సీలోజు శ్రీరాములు, కణతాల అశోక్‌రెడ్డి, రాస వెంకటేశం, మైసొల్ల మచ్చగిరి, బచ్చు శ్రీనివాస్, బొళ్ళ సుదర్శన్, మారోజు అనిల్, దొగిపర్తి సంతోష్, గండికోటి హరికృష్ణ, దుర్గయ్య, పొలు నాగయ్య, పాక పుల్లయ్య, భాషవాడ భిక్షం తదితరులు పాల్గొన్నారు.






## లారీ, బైక్ ఢీ వ్యక్తికి తీవ్రగాయాలు

**వలిగొండ, ప్రభాతవార్త :**

లారీ బైక్ ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం వలిగొండ -నాగారం గ్రామాల మూలమలుపు వద్ద చోటు చేసుకుంది. రామన్నపేట 108 సిబ్బంది మల్లేశం, వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాకు చెందిన హరిబాబు (37) వలిగొండలో నివాసం ఉంటూ మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సొంత పని నిమిత్తం నాగారం నుండి వలిగొండకు వెలుతుండగా వెనుక నుండి వస్తున్న లారీ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో భువనగిరి ఆసుపత్రికి తీసుకెళ్ళడం జరిగిందని తెలిపారు.

## యాదాద్రి ఆలయ నిధుల తరలింపును ఖండించిన కర్రె ప్రవీణ్

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి కేసిఆర్ పోటీ చేయబోయే కామారెడ్డి నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి యాదగిరిగుట్ట దేవస్థానం నిధుల నుండి 5 కోట్లు విడుదల చేయాలంటూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేయడంపై విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె ప్రవీన్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. యాదాద్రి దేవాలయ నిధులను సీఎం కేసిఆర్ తన సొంత రాజకీయాల కోసం వాడుకోవడం దుర్మార్గమని, యాదాద్రి భువనగిరి జిల్లాలో అభివృద్ధికి నోచుకోని దేవాలయాలు ఎన్నో ఉన్నాయని అభివృద్ధి చేయాలనుకుంటే వాటిని చేయాలని తెలిపారు. దేవాదాయ కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలని, లేదంటే నిరసనలను ఉధృతం చేస్తామని అన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట పట్టణంలోని 9వ వార్డులోని సాకలిగిద్దెలో గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన భారిగేట్స్, క్రేన్‌లను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ పరిశీలి ంచారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఆమె వెంట మున్సిపల్ కమీషనర్ ఎన్.బా లకృష్ణ, దండు కిరణ్‌బాబు, ఇంచార్జ సానిటరీ ఇన్స్‌పెక్టర్, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వీపర్‌లకు కనీస వేతనం ఇవ్వాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**

ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న స్వీపర్‌లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ .. నెలకు కనీసం రూ.2వేలు కూడా ఇవ్వడం లేదని, ఎలా కుటుంబం గడుస్తుందని పెరిగిన ధరల కనుగుణంగా రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీపర్స్ సంఘం జిల్లా సభ్యులు కౌసల్య, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# 25న కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

ఈనెల 25న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి కోరారు. శుక్రవారంనేరేడుచర్లలోని సిపిఎం కార్యాలయం అరిబండి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు బిఆర్ఎస్‌కార్యకర్తలకే దక్కుతున్నాయని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించకుండా కేవలం బిఆర్ఎస్ మండల, జిల్లా స్థాయి నాయకుల ఇండ్లలోనే లబ్ధి దారుల లిస్ట్ తయారవుతుందని ఆయన ఆరోపించారు. అర్హులకు కాకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇవ్వడాన్ని సిపిఎం పార్టీ ఖండిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళ బిల్లును కేవలం రాజకీయ లబ్ధి కోసమే తీసుకొచ్చిందని, రానున్న ఎన్నికలలో బిజెపి ఓటమి తప్పదనే భయంతో ముందస్తుగానే బిల్లు తీసుకొచ్చిందన్నారు. జనగణన నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే బిల్లు అమలవుతుందని షరతులు విధించిందని, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే 2024ఎన్నికలలో మహిళ రిజర్వేషన్ల బిల్లు అమలయ్యే చూడాలన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, కుంకు తిరపతయ్య, మద్రి నాగేశ్వరరావు, పాతూరి శ్రీనివాసరావు, పఠాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబునాయుడిపై పెట్టిన అక్రమ అరెస్ట్‌ల నుండి తక్షణమే విడుదల చేయాలి

హుజూర్‌నగర్ సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ అరెస్ట్‌ల నుండి తక్షణమే విడుదల చేయాలనిటిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. హుజూర్‌నగర్ మండల స్థాయి గ్రామీణ హమాలీల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపులో భాగంగా టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక ఉద్యోగ చట్టపరమైన న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడంలో పూర్తి వైఫల్యం చెందారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయడం లేదని ఆరోపించారు. వైయస్సార్ ప్రభుత్వం, అధికారులు రాజకీయ ప్రయోజనాల కోసం స్వప్రయోజనాల కోసం ఆధారాలులేని కేసుల్లో చంద్రబాబునాయుడును ఇరికించారని, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకన్న, రమేష్, లక్ష్మయ్య, బాబు,సాంబయ్య, బాషా తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వాలు అనేక కారణాలతో మహిళ రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా ప్రయత్నించారని ఇపుడు కూడా బిజెపి ప్రభుత్వం లేట్ చేయకుండా తక్షణమే అమలు చేయాలని, ఇది రాజకీయ కోణంగా రాజకీయ లబ్ది కోసం బిజెపి ప్రభుత్వం ఈ బిల్లు తీసుకొచ్చిందని, మూడు దశాబ్దాల పోరాట ఫలితం రాజకీయ సాధనంగా వాడుకోవడం తగదన్నారు. బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాలు అధికారంలో ఉండి చివరి దశలో మహిళ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టారు. మోదీ ప్రభుత్వం వైఫల్యాలు నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి అని తెలిపారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న 16 రాష్ట్రాలలో ఒక మహిళ ముఖ్యమంత్రి లేరు. ఈరోజు అందరు మహిళ బిల్లు గురించి మాట్లాడుతున్నారని ఆశ్చర్యంగా ఆందోళనగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోటమ్మ, మని,లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు చింతలపాలెం మండలంకు చెందిన మాజీ ఎంపిటిసి అమరబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీకండువా కప్పి కార్యకర్తలు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలతో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ సాధించిన తర్వాత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అనేక పథకాలనుప్రవేశపెట్టి వాటిని అమలు చేసి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను, వివిధ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ వెనుకబడిన వర్గాలను ఆదుకుంటూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం జడ్పిటిసి చంద్రకళ సైదిరెడ్డి, సర్పంచ్ అయేషా అమీర్‌సాబ్, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా లక్ష్మిగణపతి హోమం

మఠంపల్లి సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

గణేష్ ఉత్సవాలలో భాగంగా 5వరోజైన శుక్రవారం గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండలకేంద్రంలోని గ్రే గోల్డ్ సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద లక్ష్మి గణపతి హోమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. అర్చకులు సాయి, అప్పలాచార్యులు ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని అంజలిపురం రోడ్డులోని గణేష్ విగ్రహం వద్ద, అదేవిధంగా వీరభద్రుని గుడి వద్ద గణేష్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రెడ్డి పరివార్ విగ్రహం వద్ద సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలను గ్రామ పురోహితుడు శాండిల్య ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. మండపాల వద్ద సాయంత్రం పూజా కార్యక్రమాల అనంతరం భజన కార్యక్రమాలు, కోలాట ప్రదర్శనలు, భక్తి విభావరి కార్యక్రమాలను భక్తులు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ పర్సనల్ మేనేజర్ మద్ది శ్రీనివాసరెడ్డి, పరిశ్రమ అధికారులు తాతారెడ్డి, సత్యనారాయణరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, టి.శ్రీనివాస్, వెంకటరెడ్డి, లక్ష్మయ్య, మల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆర్యవైశ్యులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో మండల ఆర్యవైశ్య యూత్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమానికి హాజరయి ప్రారంభించాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను ఆర్యవైశ్య నాయకులు ఆహ్వానించారు. శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా ఆకలుసుకుని శాలువాలతో సన్మానించి ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో కమిటి సభ్యులు పబ్బతి ప్రసాద్, ఇడుపు సత్య సంపత్, పసునూరి వెంకటేష్, పట్టణ ఆర్యవైశ్య నాయకులు బండారు శ్రీనివాస్, దోసపాటి రఘు, వేణు,బండారు శ్రీనివాస్, రమేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్




## శ్రీవాసవి మాత అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు

మేళ్ళచెరువు సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీవాసవి భవన్‌లో శుక్రవారం శ్రీగణపతి స్వామివారి నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా శ్రీవాసవి మాత అమ్మవారికి , శ్రీమహాలక్ష్మిదేవి అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు ఘనంగా జరిగాయి. శ్రీగణపతి స్వామివారికి పంచామృత అభిషేకములు, అష్టోత్తర శతనామార్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. వరగాని నాగరాజు కల్యాణి పీటలపై ఆశీసులు కాగా సుదర్శనం ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఆర్యవైశ్య సంఘం

మేళ్ళచెరువు సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

స్థానిక వాసవిభవన్ ఆవరణలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నుంచి స్థానిక విద్యార్థులకు రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఊట్కూరు సౌమ్య రూ.5 వేలు, కొత్త సంతోషిణి రూ.5వేలు, కొప్పురావూరి జాహ్నవి రూ.5వేల చొప్పున విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, వరగాని నాగరాజుతోపాటు స్థానిక ఆర్యవైశ్యులంతాపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షునిగా సురేష్ యాదవ్

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

మాజీ పిసిసి అధ్యక్షులు, నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షునిగామేడారం గ్రామానికి చెందిన సంకబుడ్డి సురేష్‌ని నేరేడుచర్ల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి నియమించి నియామక పత్రాలనుశుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మండల పార్టీ అధ్యక్షుడు చిన వెంకటరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అభివృద్ధి



కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకు వెళ్లి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారీమెజార్టీతో గెలుపే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, గణపంగు నాగయ్య, ఎస్సి,బిసి,ఎస్టీ సెల్ అధ్యక్షులు ఊట్కూరి సైదులు, సోము, జాను, పాండునాయక్, కట్ట కృష్ణారావు, పారేపల్లి సత్యనారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, రాకేష్, పెద్దవంగ అజయ్, నాగరాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు వ్రాత పరీక్ష వాయిదా

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

డివిజన్ పరిధిలోని మండలాల్లో రేషన్ డీలర్ల నియామకానికి గతంలో జారీ చేసిన నోటిఫికేషన్‌కు సంబంధించి ఈనెల 24 ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే డీలర్ల వ్రాత పరీక్షను అత్యవసర ఎన్నికల విధులు నిర్వహిస్తున్నందున వాయిదా వేసినట్లు నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులుశుక్రవారం తెలిపారు. తదుపరి వ్రాత పరీక్ష తేదిని నిర్ణయించిన అనంతరం పత్రికా ముఖంగా తెలియజేస్తామని పేర్కొన్నారు.

## ఎల్ఎల్ఆర్ సర్టిఫికేట్లు అందజేత

ఆలేరు, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త):



మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఉచిత లైసెన్సులు స్లాట్ బుకింగ్ చేసుకొని పోటోలు దిగిన లబ్ధిదారులకు శుక్రవారం రోజున స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్‌టిఏ మెంబర్ పంతం కృష్ణ ఎల్ఎల్ఆర్ సర్టిఫికేట్లు అందజేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోకన్వీనర్ బైరి, మహేందర్‌గౌడ్, మైనారిటీ జిల్లా నాయకులు ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.

# వైద్యరంగంలో తుంగతుర్తిని ప్రథమస్థానంలో తీసుకవస్తా

**తుంగతుర్తి 22 ప్రభాతవార్త**

తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నానని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 45 కోట్లతో తుంగతుర్తిలో 100 పడకల ఆసుపత్రి మంజూరైందని త్వరలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో శంకుస్థాపన పనులు వారం రోజుల్లో చేపట్టేందుకు తాను చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో దశాబ్ది కాలం కల నెరవేరి ఈ ప్రాంత పేద ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందుతాయని అన్నారు. అంతేకాక తెలంగాణ డయాగ్నటిక్ సెంటర్ ఏర్పాటుతో పాటు మండలంలో 10 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేశామని అందులో పది మంది డాక్టర్ల పోస్టులు కూడా మంజూరయ్యాయని అన్నారు. తాను నియోజకవర్గంలోని సమస్యల పట్ల దృష్టి సారించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. కులాలకు మతాలకు పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా కృషి చేస్తున్నానని తెలిపారు. గృహలక్ష్మి పథకం, బిసి బంధు పథకం ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియని అన్నారు. పథకం పొందని వారు ఆందోళనకు గురికావద్దని అన్నారు. మండలంలో గృహలక్ష్మి పథకానికి 2700 మంది దరఖాస్తు చేస్తే అందులో 2200 మంది అర్హులుగా అధికారులు గుర్తించారని 410 మందికి మొదటి విడతగా రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. మిగతా వారందరికి దశల వారీగా దరఖాస్తు చేసుకున్న వారందరికి అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం అధికారుల అలసత్వం వల్ల చాలా గ్రామాల్లో మంచినీరు రావడం లేదని పలువురు సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన అధికారులపై ఆగ్రహించారు. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి వారం రోజుల్లో మిషన్ భగీరథ వాటర్ ప్రతి గ్రామంలో వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో విద్యుత్‌తో పాటు ఇతర సమస్యలు ఏమైన ఉంటే తన దృష్టికి తీసుకరావాలని సభ్యులను కోరారు. మండలంలోని వివిధ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై ఇంజనీరింగ్ అధికారులు పాఠశాలకు వెళ్లి టాయిలెట్స్‌తో పాటు ఇతర సమస్యలపై అంచనా వేసి తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ మేరకు స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్లో గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు, డిఆర్‌డిఏ పిడి కిరణ్‌కుమార్, ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపిడిఓ భీమ్‌సింగ్ నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగందర్‌రావు, రైతు బంధు జిల్లా అధ్యక్షులు రజాక్, డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ గుడిపాటి సైదులుతో పాటు వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.




# గృహలక్ష్మి పథకంలో అవకతవకలను పరిశీలించాలని వినతి

**తిరుమలగిరి 22 ప్రభాతవార్త**

గృహలక్ష్మి పథకంలో జరుగుతున్న అవకతవకలపై అధికారులు పరిశీలించాలని బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్ రమణరెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు చోటు చేసుకున్నాయని క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించాలని నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పక్కా ఇల్లు ఉన్న వారిని లబ్ధిదారులుగా గుర్తించారని చెప్పారు. అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న నిరుపేదలను గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్‌తో



పరిశీలన చేసి అర్హులైన నిరుపేదలకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బంగారాజు, దీనదయాళ్, మల్లయ్య, వెంకన్న, సైదులు, యాకన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద లబ్దిదారులకే గృహలక్ష్మి, దళిత బంధు వర్తింపజేయాలి

**నూతనకల్ 22 ప్రభాతవార్త**

నిరుపేద లబ్దిదారులకే గృహలక్ష్మి, దళిత బంధు పథకంలను వర్తింపజేయాలని మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్‌కు షరతులతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో లబ్ది పొందిన వారి నుండి కొంతమంది నాయకులు మామూళ్లు వసూలు చేస్తున్నారని మామూలు ముట్ట చెప్పిన వారికే సంక్షేమ పథకాలు వర్తించేలా ఆ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలా జరగకుండా ఇకనైన జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నిరుపేదలైన లబ్దిదారులకే దళిత బంధు గాని,



గృహలక్ష్మి గాని, బిసి బంధు గాని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల సురేందర్, జానయ్య, రాజు, సతీష్, నాగరాజు, సుకుమార్, పరమేష్, లలిత, కృష్ణయ్య, పద్మ, శ్రీను, గంగరాజు, లింగయ్య, రంగయ్య, సైదమ్మ, పూలమ్మ, సూరమ్మ, రాంబాబు, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నాగారం 22 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం నాగారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 30 మంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి ఎంపికలలో నిజమైన అర్హులకు బిఆర్ఎస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటభిక్షం, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదులు, మండల కార్యదర్శి వలి, గ్రామశాఖ అధ్యక్షులు లింగయ్య, ఉపాధ్యక్షులు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి యాదయ్య, గౌరవ



అధ్యక్షులు కమల్, సలహాదారులు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల్ మీరా, షేక్ జాన్ హుస్సేన్, సంపత్, అక్బర్ పాష తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి




# సోమన్న మృతి పట్ల సంతాపం

**తిరుమలగిరి 22 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ సోమన్న మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, నాయకులు శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, ఎంపిటిసి ప్రవీణ్, సోమయ్య, ఉపేందర్, ఐల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేషుడికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి 22 ప్రభాతవార్త**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకోని తిరుమలగిరి పట్టణంలో ఆర్య వైశ్య సంఘన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, కౌన్సిలర్ బత్తుల శ్రీను, పట్టణశాఖ అధ్యక్షులు తిరుమని యాదగిరి, ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య, నాయకులు సామ అంజనేయులు, ప్రవీణ్, సురేష్, తెడ్డు భాస్కర్, కొండయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నూతనకల్ 22 ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాలు, డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమల మందును పిచికారి చేయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శర్మ, అంగనివాడీలు నాగమణి, రఫియా, సరిత, ఆశాలు రాజేశ్వరి, రేణుక, సుహాసిని, సంతోష, కారోబార్ శంభయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే వారితో కలిసి ప్రభుత్వం దిగి వచ్చేదాకా పోరాటం చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. శుక్రవారం భువనగిరి పార్లమెంటు సభ్యులు పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలమేరకు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మె చేపడుతున్న ఆంగన్‌వాడీ ఉద్యోగులకు మద్దతు తెలుపుతూ సమ్మె శిబిరంలో పాల్గొని నినాదాలు చేశారు. వారి ఆవసరాలకు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చికెన్ యాదయ్య, యానాల రాంరెడ్డి, సిగ విష్ణు, సర్పంచ్‌లు కోమ్మనబోయిన మల్లేష్, మాదాసు చంద్రశేఖర్, నూకల శంకర్, ఉపసర్పంచ్‌లు వడ్డె భూపాల్ రెడ్డి, బత్తుల జలంధర్ రెడ్డి, జెక్కలి పరమేశ్, దామెర ఉదయ్, జెరిపోతుల



భరత్, అంగనవాడి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు సింగారపు లక్ష్మి, నాయకులు బైరోజు వెంకటాచారి, యాదగిరి రెడ్డి, పున్నయ్య, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శివరాజు, ఐతరాజు వెంకన్న. పున్న నాగార్జున, మిర్యాల రామనారాయణ, గోవర్ధన్, చేరిపల్లి విజయ్, జిల్ల రమేశ్, శ్రీపతి గణేష్, రాచకొండ సాయికుమార్ , రెడ్డిపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త.



సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని, రైతుల సంక్షేమమే కేంద్ర సహకార బ్యాంక్ లక్ష్యమని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెడిసిసిబి బ్యాంక్‌ను శుక్రవారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు మరిన్ని సేవలు అందించేందుకు చందుర్తి మండల కేంద్రంలో నూతన బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ బ్యాంక్ ద్వారా ముఖ్యంగా రైతులకు పూర్తి స్థాయిలో సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, పాడి, పరిశ్రమ, కోళ్ల పరిశ్రమతోపాటు అన్ని రంగాలకు రుణాలను అందజేసి ఆదుకుంటుందని అన్నారు. కెడిసిసి బ్యాంక్ ద్వారా విదేశాలకు వెళ్లి ఉన్నత విద్య కోసం 600 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. తెలటంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే, ఇందుకు తమ బ్యాంక్ కూడా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణలో ఉద్యోగాలు అది .కంగా వస్తున్నాయని, తమ సహకార బ్యాంక్ ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 8వేల మందికి సహకార బ్యాంక్‌లో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు విధించడంతో తమ బ్యాంక్‌కు కొంత ఇబ్బంది కలుగుతుందని అన్నారు. అయినప్పటికీ వాటన్నింటిని అధిగ మించి ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. వ్యాపార రంగానికి కోటి రూపాయల వరకు రుణాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరిపుష్టి సాధించడమే తమ ధ్యేయమని అన్నారు. మహిళలకు 8వేల సంఘాలకు రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాక ముందుకు 1300 కోట్ల ఉన్న వ్యాపారం ఇప్పుడు 6వేల కోట్లకు వెళ్లిందని అన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40వేల కోట్ల వ్యాపారం జరుగు తుందని అన్నారు. మండలాల్లో ఉన్న బ్యాంక్ సేవలు గ్రామాల్లో కూడా విస్తరింపజేస్తామని అన్నారు. గూగుల్ పే, యుపిఐ, ఫోన్ పే ద్వారా సేవలంది స్తామని అన్నారు. సహకార బ్యాంక్ ద్వారా 250 రకాల సేవలు అందుబాటులో ఉన్నా యని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నామని అన్నారు. మా స్వప్నం గ్రామీణ సౌభాగ్యం అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. కెడిసిసిబి బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా బ్యాంక్ సీఈవో సత్యనారాయణ రావు, కెడిసిసిబి డైరెక్టర్ జలగం కిషన్ రావు, జడ్పిటిసి నాగం కుమార్, సింగిల్ విండో చైర్మన్‌లు తిప్పని శ్రీనివాస్, ఏనుగు తిరుపతి రెడ్డి, బండ నర్సయ్య, వైస్ ఎంపిపి అబ్రహం, ఎంపిటిసి పులి రేణుక సత్యం, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, బత్తుల కమలాకర్, బ్యాంక్ మెనేజర్ అజయ్ కుమార్, సీఈవోలు గంగారెడ్డి, శ్రీవర్ధన్, ఎంపిడిఓ రవీందర్, ఐకెపి ఎపి రజిత, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ రుణాలను కొండూరి రవీందర్ రావు రైతులకు అందజేశారు. ఇది ఇలా ఉండగా చందుర్తి సర్పంచ్ ప్రేమలతకు బదులుగా ఆమె భర్త శ్రీనివాస్ స్టేజీపైకి వచ్చి ఉపన్యాసం ఇవ్వడంతో పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా ప్రజాప్రతినిధి ఉన్నప్పటికీ ఆమె స్థానంలో భర్త రావడం ఏమిటనీ మిగతా ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు.

# కొబ్బరిచెట్ల పెంపకానికి ప్రభుత్వ ప్రోత్సాహం

### కట్టంగూర్ ఎంపిడిఓ పోరెండ్ల సునీత

కట్టంగూర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



కొబ్బరిచెట్ల పెంపకానికి తెలంగాణ ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహాన్ని అందజేస్తుందని, దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ పోరెండ్ల సునీత పేర్కొన్నారు. ఈమేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ రోజువారి జీవనంలో భాగంగా మనం ప్రతినిత్యం పట్టణాల్లో, గ్రామాల్లో, రోడ్ల వెంబడి ఏర్పాటుచేసిన కొబ్బరి బోండాల స్టాల్స్‌ను చూస్తుంటామని, అవి అన్నికూడా ఇతర రాష్ట్రాల నుంచి మాత్రమే ఎక్కువశాతం దిగుమతి చేసుకుంటామని, ఇవి రూ.30 నుంచి రూ.80వరకు ధర పలుకు తుందన్నారు. అక్కడి రైతులు కొబ్బరిచెట్లను పెంపకం ద్వారా ఎక్కువ మొత్తంలో లాభాలను గడిస్తున్నారని, ఇక్కడి రైతులు కూడా కొబ్బరిచెట్ల పెంపకంపై దృష్టి సారించి ఆర్థిక స్వావలంభనను సాధించాలన్నారు. రైతు సంక్షేమం కొరకు తెలంగాణ ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం మన కెసిఆర్ సార్ మన రైతన్నల కోసం విన్నూత్న పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. పొలం గేట్ల మీద కొబ్బరి చెట్ల పెంపకంకొరకు ప్రవేశపెట్టిన ఈపథకంలో భాగంగా ప్రతి ఎకరానికి 40 కొబ్బరి చెట్లు పెట్టుకోవచ్చునని ఎంపిడిఓ పేర్కొన్నారు. గుంత తీయడానికి, మొక్క పెట్టడానికి, మొక్క ఖరీదుకి, మొక్క సంరక్షణకు రైతుకి భారం కాకుండా ప్రభుత్వం కొంత సహాయం కూడా అందజేస్తుందని, దాంతో పాటుగా మన మండలం నుండి మీకు సలహా సూచనలు కూడా ఉచితంగా నిపుణులతో ఇప్పించబడుతుందని, రైతులు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులను గానీ, ఎఫ్ఎలను గానీ సంప్రదించాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి సెప్టెంబర్ 26 చివరి తేదీ అని ఎంపిడిఓ సునీత పేర్కొన్నారు.

## ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు తీసుకున్న గోపాల్‌రెడ్డికి సన్మానం

మోత్కూర్ ప్రభాతవార్త:



ఇటీవల ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియలో భాగంగా మోత్కూర్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు తీసుకున్న తీపిరెడ్డి గోపాల్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కంచర్ల క్రాంతి రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ళ కుమార స్వామిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తనవంతు కృసి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 10వ వార్డు అధ్యక్షులు చేతరాసి వెంకన్న, యూత్ ఉపాధ్యక్షులు మొరిగాల శ్రీను, కూరెళ్ల రమేష్, యూత్ సభ్యులు కొండపల్లి స్వామి, కూరెళ్ల సూర్య, మెంత నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత గుడికి బోరుమోటార్ వితరణ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం దుర్గామాత గుడి దగ్గర గ్రామ సర్పంచ్ కొమురెల్లి రామిరెడ్డి సొంత ఖర్చులతో బోర్ వేయగా అదే గ్రామానికి చెందిన నోముల నర్సిరెడ్డి పెదకాపు మోటారును విరాళంగా అందజేశారు. గుడి వద్ద నీళ్ల లేక భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంలో బోరు మోటార్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమురెల్లి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ నోముల నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ తలుపునూరి అంజయ్య గౌడ్, వార్డు మెంబరు కొసన అంజయ్య, గొడ్డేట్టి ఎల్లయ్య, నోముల అంజిరెడ్డి, నోముల జయపాల్ రెడ్డి, తుమ్మల గోపాల్ రెడ్డి, తలుపునూరి మల్లయ్య, సాయిరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది కోలమల్లయ్య, కోల మచ్చగిరి, డి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్రీ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108లో ఉద్యోగ అవకాశాలు

మోత్కూర్ ప్రభాతవార్త:

108 అత్యవసర సర్వీసులో సేవలందించడానికి హాస్పిటల్ బేస్ట్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డిస్టిక్ మేనేజర్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఎక్కడైనా పనిచేయాలని, హాస్పిటల్ బెస్డ్ ఈఎంటి అర్హతలు బీఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం, ఏఎన్ఎం ఎంపీహెచ్‌డబ్ల్యూ చేసినవారు ఉద్యోగానికి 26 సంవత్సరాల వయస్సు పైబడిన వారు అర్హులన్నారు. జిల్లా మేనేజర్ పోస్టు ఉద్యోగానికి బీటెక్, మెకానికల్ ఐదు సంవత్సరాలు అనుభవం ఉండి 26 సంవత్సరాల వయసు ఉండి పైబడిన వారు ఉత్తీర్ణులైన వారు ఎంపిక చేయబడును అని, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 25న ఇంటర్వ్యూ నిర్వహించే భువనగిరి జిల్లా ఆసుపత్రి 108 కార్యాలయం నందు సంప్రదించగలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు ఒక సెట్ జీరాక్స్‌తో రాగలరని, వివరాలకు 8008935522 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## సుప్రీం కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం నెరవేర్చాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు దీక్ష చేపట్టి పన్నెండు రోజులు అవుతున్నా ప్రభుత్వం చొరవ చూపక పోవడం సరికాదని ఆయన కోరారు.

## జెఎసి ఆధ్వర్యంలో నేడు వేములవాడ బంద్

వేములవాడ, ప్రభాతవార్త.

జెఎసి ఆధ్వర్యంలో నేడు వేములవాడ బంద్‌కు పిలుపునిచ్చారు. రాజన్న ఆలయ నిధులను కామారెడ్డికి తరలించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిధుల కేటాయింపు ఆపాలని రాజకీయ పార్టీలు కలిసి జెఎసిగా ఏర్పడి బంద్ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్, బిజెపి, అడ్వకేట్‌లు కలిసి శుక్రవారం పట్టణంలోని వ్యాపారులను కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



**ప్రభాతవార్త సూర్యాపేట :** మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని దేశంలోనే ఏ ప్రభుత్వం చేయని పనులు తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేసిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో 80 లక్షల వ్యయంతో నిర్మించనున్న మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ముస్లింల కోరిక నెరవేరిందన్నారు. గత పాలకులు ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ గానే చూశారని వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మైనార్టీల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. వారి అభ్యున్నతికి, సంక్షేమానికి మైనార్టీ గురుకులాలు, షాదీముబారక్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు, ఇమాం, మౌజమ్‌లకు గౌరవ వేతనాలు, హజ్ యాత్రికకులకు ఏర్పాట్లు, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తదితర కార్యక్రమాలు చేపట్టి అమలు చేసినట్లు పేర్కొన్నారు. పేద మైనార్టీ ల విద్యార్థుల కోసం 206 గురుకులాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద ఒక్కో మైనార్టీ విద్యార్థికి రూ.20 లక్షల వరకు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధిలో దేశానికి సూర్యాపేట ఆదర్శంగా ఉందన్నారు. సూర్యాపేటకు వ్యాపారసంస్థలు క్యూ కట్టాయన్నారు.రానున్న మూడేండ్లలో మెట్రో నగరాలకు ధీటుగా సూర్యాపేట పట్టణాన్ని తీర్చిదిద్దుతామన్నారు. ఐటి రంగంలో హైద్రాబాద్ తరువాత స్థానం సూర్యాపేట దేనన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మౌలానా అక్తర్‌సాహెబ్, గాయిబ్, హఫీజ్, ఖలీల్, రియాజ్, కౌన్సిలర్లు తాహెర్ పాషా, జహీర్, రాధిక, షాదీఖానా చైర్మన్ సలీం, మౌలానా, అజీజ్, గౌస్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ 2న సూర్యాపేటలో ఐటి హబ్ ప్రారంభం

### ఈ నెల 26న జాబ్‌మేళా

### మొదటి విడతగా 250 మంది యువతకు ఐటి ఉద్యోగాలు



**ప్రభాతవార్త సూర్యాపేట :** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూర్యాపేటలో ఐటి హబ్ ప్రారంభోత్సవానికి చర్యలు చేపట్టారు. అక్టోబర్ 2న ఐటి హబ్ ప్రారంభించనున్నట్లు ఈ నెల 26న ఇంటర్వ్యూలు నిర్వహించి వెంటనే నియామక పత్రాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఐటి మంత్రి కె.తారకరామారావు ఆహ్వానం మేరకు ఉద్యోగుల ఎంపికకైకొన్ని ఐటి కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా క్యూఆర్ కోడ్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. మొదటి విడతగా 250 మంది యువతకు ఐటి ఉద్యోగాలు వరించనున్నట్లు పేర్కొన్నారు. మెట్రో నగరాలకే పరిమితమైన ఐటి హబ్ సూర్యాపేటకు రానుంది. ఉన్న ఉర్లోనే ఐటి ఉద్యోగాలు చేసుకునే అవకాశాన్ని యువతకు కల్పించే లక్ష్యంగా ఐటి హబ్‌ను అక్టోబర్ 2న రాష్ట్ర మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి ప్రారంభించనున్నారు. పాత కలెక్టరేట్ భవనంలో ఈ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ మేరకు జాబ్ మేళా పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నందున యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు రోజుల వ్యవధిలోనే ఐటి కార్యకలాపాలను నిర్వహించేందుకు 9 కంపెనీలు ముందుకు వచ్చాయని భవిష్యత్‌లో మరిన్ని కంపెనీలు ముందుకు రానున్నట్లు మంత్రి తెలిపారు. రానున్న మూడేండ్ల కాలంలో వేలాది మందికి విస్తరింపచేసి ఐటిలో హైద్రాబాద్ తరువాత సూర్యాపేటను తీర్చిదిద్దుతామన్నారు. పాతకలెక్టరేట్ భవనాన్ని వారం రోజుల్లో కార్పోరేట్ తరహాలో అన్ని హంగులతో తీర్చిదిద్దాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసి ఎండి నర్సింహారెడ్డి, మార్క్ డైరెక్టర్ శ్రీకాంత్‌సిన్హా, ఐటి డైరెక్టర్ రంగినేని విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత ప్రాంతంగా చేయాలి: జిల్లాకలెక్టర్ ఆర్.వి.కర్ణన్





**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** నల్లగొండ జిల్లాను క్షయ రహిత ప్రాంతంగా చేయాలని సంబంధిత అధికారులు, డాక్టర్లను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డాక్టర్లు సమన్వయంతో టిబి నివారణకు కృషిచేయాలని ఆయన తెలిపారు. టిబి నివారణకు పిహెచ్‌సిల వారిగా ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా విస్తృత ప్రచారంగావించి స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి మెడికల్ క్యాంపులో డయాబెటిక్, పోస్ట్ కోవిడ్, టిబికేసులు, కిడ్నీ, క్యాన్సర్, సిఓపిడి, హెచ్ఐవి, ఇతర వ్యాధులు ఉన్నవారిని గుర్తించి వారికి తెమడ టెస్టులు కూడా ప్రత్యేకంగా చేయాలన్నారు. డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.డెంగ్యూ కేసుల విషయంలో డాక్టర్లుప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు. జిల్లా వ్యాప్తంగా వైరల్ ఫీవర్ టెస్టులను పెంచాలన్నారు . అదే విధంగా క్షేత్రస్థాయిలో డెంగ్యూ నివారణకు వైరల్ ఫీవర్ టెస్టులను పెంచాలన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ కేసుల నివారణకు మున్సిపల్ కమీషనర్లు,డిపిఓ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండలాల వారిగా ఫీవర్ టెస్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు తగిన ప్రణాళిక ప్రకారం టీం వర్క్ చేయాలన్నారు. జిల్లాలో ముఖ్యంగాఆరోగ్య మహిళా శిబిరాలలో ఎక్కువ సంఖ్యలో మహిళలకు అత్యధిక పరీక్షలు చేయడం శుభపరి ణామం అని అన్నారు. ఇందుకు కృషి చేసిన డాక్టర్లను ఆయన అభినందించారు. డిప్యూటి డిఎంహెచ్ఓ అన్నిరకాల టెస్టులు నిర్వహించే లా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. గణేష్ మండపాల వద్ద కూడా దోమలు లేకుండా ఫాగింగ్, ఇతర పారిశుద్ధ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్, తెలంగాణరాష్ట్ర టిబి ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, డిప్యూటి డిఎంఅండ్ హెచ్ఓలు డాక్టర్ వేణుగోపాల్,డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ అరుంధతి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి,నల్లగొండ జిల్లా జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమండాక్టర్ స్టెల్లా,డాక్టర్ మోత్కూరు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, ప్రభాతవార్త :** తుర్కపల్లి మండలంలోని దయ్యంబండ తండా గ్రామ పరిధిలోని మంచిరోని మామిళ్ళలో సిసి రోడ్లు, మహిళ భవనంకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పివైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్ పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి సర్పంచులు వెన్నకూచి రామ్మోహన్ శర్మ నాగారం మహేందర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెలాఖరుకి సాగర్ నీరు విడుదల

### - రైతు బాంధవుడు కెసిఆర్

### - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుండి ఎడమ కాలువకు ఈ నెలాఖరుకు ఒక తడి నీరు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారులను ఆదేశించినట్లు హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పేర్కొన్నారు. ఆయన శు క్రవారం నేరేడుచర్లలోని పలు గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాన్‌పాడ్ రోడ్డులో ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగర్ ప్రాజెక్ట్ నుండి నీటి విడుదలపై ఇప్పటికే ముఖ్యమంత్రి కెసిఆర్ ఈఎన్‌సితో మాట్లాడి నిర్ణయం తీసుకొని నీటి విడుదలపైఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కృష్ణపరివాహక ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితి నెలకొని సాగర్ ప్రాజెక్ట్‌కు నీరు రాకపోవడంతో ప్రస్తుత వానాకాలం పంటకు సాగునీరు విడుదల చేయలేని పరిస్తితి నెలకొందని, వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం వలన ప్రభుత్వం నీరు విడుదల చే యలేకపోయిందని ఇది గమనించకుండా ప్రతిపక్షాలు అనవసరమైన రాద్ధాంతాలు చేస్తున్నాయని రైతులు దీనిని పట్టించుకోవద్దని తెలిపారు. ఈ నెలాఖరుకు విడుదల చేసే నీరుతో ప్రస్తుతం ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు దోహదపడుతుందని, భూగర్భజలాలు పెంపొంది సాగు, తాగునీటి ఇబ్బందితొలిగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార కండేయ, సహకారసంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, పట్టణప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్దసైదులు, కౌన్సిలర్లు షేక్ బాషా, తాళ్లూరి సాయి, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు చింతకుంట సోమిరెడ్డి, మాజీ మార్కెట్‌కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు సులువయాదగిరి, ఇంజమూరి శ్రీరాములు, వేమూరి నారాయణ, కుంకు శ్రీనివాసరావు, రాజేష్, శ్రీను, గణపతి నవరాత్రుల నిర్వాహకులు పోలా విశ్వనాదం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

